# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in   ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం   తెలుగు దిన పత్రిక

సంపుటి : 02   సంచిక : 212   శనివారం   11- 04 - 2026   పేజీలు : 4   వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

**98497 07349**



**ముఖ్య ప్రకటనలు**

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.
ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349


## కొత్త పలుకుపై వైసీపీ వ్యాఖ్యలు

# కేబినెట్‌లో చర్చ...

**అమరావతి, ఏప్రిల్ 10 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో 'కొత్త పలుకు'పై వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై ఏబీ కేబినెట్‌లో చర్చ జరిగింది. మంత్రి నిమ్మల రామానాయుడు ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'కొత్త పలుకు కాదు... ఇక పలుకే ఉండదు' అని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వ్యాఖ్యానించినట్లు రామానాయుడు కేబినెట్‌కు తెలియజేశారు. దీనిపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. 'లేపేస్తాను అని అంటున్నారు... వైసీపీ అరాచకాలు పరాకాష్టకు చేరాయి. ఎవరిని లేపుతారు.. ఇటువంటి క్రిమినల్స్ చేసే బెదిరింపులకు ఎవరూ భయపడరు' అని సీఎం అన్నారు.

క్రిమినల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఫర్మ్‌గా డీల్ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. బెదిరించి భయపెడదామని అనుకుంటున్నారని మండిపడ్డారు. ఇటువంటి రాజకీయాలను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా గమనించాలని, అన్ని విషయాలను ప్రజలకు తెలియజేయాలని మంత్రులకు సీఎం సూచించారు. 'క్రిమినల్స్ ఇలానే రాజకీయాలు చేస్తారు. వాళ్ల ఆటలు సాగనివ్వకూడదు. ప్రజలకు నిజాలు తెలియచేస్తే సరిపోతుంది. డైవర్షన్ పాలిటిక్స్‌కు వాళ్లు అలవాటు పడ్డారు' అంటూ ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు.

**కేబినెట్ అజెండా లీక్‌పై చర్చ**

కేబినెట్ అజెండా లీక్ అవుతున్న విషయంపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. 'కేబినెట్ అజెండా బయటకు వెళ్తుంది. అందరం బాధ్యతగా ఉండాలి. చాలా ముఖ్యమైన విషయాలు ఉంటాయి... ముందు మన వద్దకు



వస్తుంది' అని సీఎం అన్నారు. గతంలో బడ్జెట్ లీక్ అయితే 30 మంది మంత్రులు రాజీనామా చేశారని, ఎన్టీఆర్ ఎవరు లేకుండా 15 రోజులు ప్రభుత్వాన్ని నడిపారని సీఎం గుర్తు చేశారు. పేపర్ లీక్ కేసులో ఆ రోజు బాలయోగి రాజీనామా చేశారని చెప్పారు. ఇప్పుడు సాంకేతికతతో ఎవరి నుంచి లీక్ అయిందో తేలికగా కనుక్కోవచ్చని స్పష్టం చేశారు. మంత్రులు, కార్యదర్శులు బాధ్యతగా ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

మహిళా రిజర్వేషన్లపై బీజేపీ

## 'మాస్టర్ ప్లాన్'..

పార్లమెంటు బిల్లుకు ముందే దేశవ్యాప్త ప్రచారం!




**ఢిల్లీ, ఏప్రిల్ 10 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఢిల్లీ వేదికగా రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి.

2 లో

## మహిళల జోలికొస్తే అదే చివరి రోజు: మంత్రి సవిత..



కడప: జిల్లాలో విద్యార్థిని హత్య కేసు ఉదంతం ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఓ బాలికను ప్రేమోన్మాది అత్యంత పాశవికంగా గొంతు కోసి హతమార్చడం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనపై ఏపీ మంత్రి సవిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రేమపేరుతో బాలికను హత్య చేశాడని తెలుసుకుని ఆమె ఆవేదనకు గురయ్యారు. విద్యార్థిని హత్య అత్యంత బాధాకరమని మంత్రి అన్నారు. ఎంతో భవిష్యత్తు కలిగిన బాలిక హత్యకు గురికావడం మనసును కలిచివేస్తోందని చెప్పారు. బాలిక కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని.. నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు.ఇంకెవరూ మహిళల వైపు కన్నెత్తి చూడకుండా ఉండేలా శిక్షిస్తామని బాధిత కుటుంబానికి మంత్రి సవిత భరోసా కల్పించారు. నిందితుడు ఎంతటి వాడైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. మహిళలు, బాలికల పట్ల ఉన్మాదుల్లా వ్యవహరిస్తే ఉక్కుపాదంతో అణిచివేస్తామని హెచ్చరించారు. మహిళలపై సైకోల్లా ప్రవర్తిస్తే వారికి అదే చివరి రోజు అవుతుందని ఆగ్రహించారు. కూటమిది మహిళా పక్షపాత ప్రభుత్వమని

2 లో

## నరసరావుపేట డీఎస్పీగా యం.హనుమంతరావు.




**క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట ప్రతినిధి(జి.యం.కె)-** రాష్ట్రంలో పలువురు డీఎస్పీలను బదిలీలు చేసి పోస్టింగ్స్ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో సత్తెనపల్లి డీఎస్పీగా విధులు నిర్వహిస్తూ నరసరావుపేట ఇంచార్జ్ డిఎస్పీగా కొనసాగుతున్న మేదరమెట్ల హనుమంతరావును నరసరావుపేట డీఎస్పీగా పూర్తి భాద్యతలతో బదిలీ చేస్తూ అధికారిక ఆదేశాలు వెలువడ్డాయి.ఇప్పటి వరకు నరసరావుపేట ఇంచార్జ్ అధికారిగా కొనసాగుతున్న హనుమంతరావు ఇకనుండి నరసరావుపేట డిఎస్పీ గా పూర్తి భాద్యతలు చేపట్టానున్నారు. నరసరావుపేట ఇన్చార్జి డిఎస్పీగా కొనసాగుతూ డివిజన్ పరిధిలో అనేక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేశారు.అలాగే స్నేహ పోలీసింగ్ కు పెద్దపీట వేస్తూ జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఆదేశాలతో డివిజన్లో ఎటువంటి అల్లర్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ నేరాలను తగ్గించారు. ఇకనుంచి నరసరావుపేట డిఎస్పీగా పూర్తి బాధ్యతలు తీసుకున్న ఆయనకు మరింత బాధ్యతలు పెరిగాయి నరసరావుపేట డివిజన్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా తక్షణం స్పందించి తమ సిబ్బందిని అప్రమత్తం చేస్తూ నరసరావుపేట డివిజన్ ను నేరరహిత కేంద్రంగా చేస్తారని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## గుంట నక్కల రాజకీయం:

**శ్రీకాకుళం:ఏప్రిల్ 10 క్రైమ్ కౌంటర్ న్యూస్):** శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ ఆధారితమని, జిల్లా ప్రజలకు సాగునీటి భద్రత కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. వంశధార నీటిని సద్వినియోగం చేసుకుని జిల్లాను సస్యశ్యామలం చేయాలని పూనుకున్నట్లు ఆయన చెప్పారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో శ్రీకాకుళంలో సాగునీటి వ్యవస్థను గాలికి వదిలేశారని కేంద్ర మంత్రి మండిపడ్డారు. 2010లో వంశధార ట్రైబ్యునల్ ఏర్పాటు అయ్యిందని.. అప్పటి నుంచి నేరడి బ్యారేజ్ విషయంలో ఒడిశాతో ఉన్న సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసినట్లు ఆయన చెప్పారు.నేరడి బ్యారేజ్ సమస్యకు చెక్.. 2024లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నేరడి బ్యారేజ్ సమస్యపై దృష్టి పెట్టామని ఈ సందర్భంగా రామ్మోహన్ చెప్పుకొచ్చారు. ఒడిశాలోనూ బీజేపీ ప్రభుత్వం రావటంతో సమస్య పరిష్కారానికి మార్గం



సుగమం అయ్యిందని హర్షం వ్యక్తం చేశారు. వంశధార ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పు ఆధారంగా గెజిట్ నోటిఫికేషన్ తెచ్చుకున్నామని.. సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉన్న సమస్య పరిష్కారమైందని తెలిపారు. దీనిపై వైసీపీ నేతలు ఇప్పుడెందుకు మాట్లాడటం లేదని రామ్మోహన్ నాయుడు ప్రశ్నించారు. కేంద్ర మంత్రి అయినా తన మొదటి ప్రాధాన్యత జిల్లా అభివృద్ధికే అనిసుగమం

2 లో




## రెయిన్ అలర్ట్..

**అమరావతి, ఏప్రిల్ 10 క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాబోయే మూడు గంటల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో వాతావరణం మారే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈరోజు (శుక్రవారం) ఓ ప్రకటన విడుదల చేశారు. ఉత్తరాంధ్ర, మన్యం జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్య ప్రాంతాలు – హెచ్చరికలు..

2 లో

## మహిళా రిజర్వేషన్లపై బీజేపీ 'మాస్టర్ ప్లాన్'.. పార్లమెంటు బిల్లుకు ముందే దేశవ్యాప్త ప్రచారం!

దశాబ్దాలుగా నలుగుతున్న మహిళా రిజర్వేషన్ల చట్ట సవరణ బిల్లు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో దీనిని ఒక చారిత్రాత్మక విజయంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ భారీ కార్యాచరణను సిద్ధం చేసింది. భారత రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. 2029 ఎన్నికల నుంచే చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా చట్టంలో అవసరమైన సవరణలు తీసుకువచ్చేందుకు రంగం సిద్ధమైంది.

మహిళ బిల్లుపై దేశవ్యాప్త అవగాహన కల్పించేందుకు బీజేపీ జాతీయ నాయకత్వం వ్యూహరచన చేస్తోంది. ఇందులో భాగంగానే ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో పలు రాష్ట్రాల అధ్యక్షులతో జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావుతో పాటు ఇరు రాష్ట్రాల ఇన్‌చార్జ్ కార్యదర్శులు హాజరయ్యారు. పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడానికి ఉన్న ఈ ఐదు రోజుల్లో పలు రాష్ట్రాల వ్యాప్తంగా మహిళా మోర్చా ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనలు.. ఈనెల 16వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో మహిళ బిల్లు చర్చకు రానుంది. మూడు రోజుల్లోనే వీటికి ఆమోద ముద్ర వేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. మహిళా రిజర్వేషన్లను 2029 సాధారణ ఎన్నికల నుంచి అమల్లోకి తీసుకురావాలని మోదీ ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనివల్ల చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం గణనీయంగా పెరుగుతుంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన రిజర్వేషన్ల అమలుకు, నియోజకవర్గాల పునర్విభజనకు బీజేపీ సర్కార్ సిద్ధమవుతోంది. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ప్రస్తుతం ఉన్న స్థానాల సంఖ్యను 50 శాతం వరకు పెంచాలనే యోచనలో ప్రభుత్వం ఉంది. ఈ విషయంపై ఇప్పటికే కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్ని పార్టీలతో సంప్రదింపులు జరిపారు. మహిళా రిజర్వేషన్లపై భిన్నాభిప్రాయాలు.. మహిళా రిజర్వేషన్లకు అన్ని పార్టీలు మద్దతు ఇస్తున్నప్పటికీ, అమలు చేసే విధానంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విపక్ష పార్టీలు 2011 గణాంకాల కంటే, 2026 జనాభా లెక్కలనే ప్రాతిపదికగా తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. నియోజకవర్గాల సంఖ్య పెంచడం వల్ల దక్షిణ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గుతుందనే ఆందోళనల నేపథ్యంలో 2026 లెక్కల ప్రాధాన్యతను విపక్షాలు నొక్కి చెబుతున్నాయి. పార్లమెంటులో మహిళ బిల్లు ఆమోదం పొందిన తర్వాత దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీలు నిర్వహించి, మహిళా ఓటర్లను తమవైపు తిప్పుకోవాలని బీజేపీ భావిస్తోంది. 2029 ఎన్నికల ముఖచిత్రాన్ని మార్చే ఈ చట్ట సవరణ బిల్లు భారత ప్రజాస్వామ్యంలో ఒక మైలురాయిగా నిలవనుంది. ఈ కీలక బిల్లుపై పార్లమెంటులో ఎలాంటి చర్చ జరుగుతుందోనని దేశమంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

## మహిళల జోలికొస్తే అదే చివరి రోజు: మంత్రి సవిత..

అన్నారు. యువత బాధ్యతతో మెలగాలని.. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హితవుపలికారు. మగ పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ఓ కన్నేసి ఉంచాలని మంత్రి సవిత విజ్ఞప్తి చేశారు. ఈ ఘటన కడప జిల్లా ఖాజీపేట మండలంలో ఈరోజు జరిగింది. ఆంజనేయకోట్టాలు గ్రామానికి చెందిన ఆవుల వెంకటేశ్, అదే మండలంలోని మరో గ్రామానికి చెందిన బాలికను ప్రేమపేరుతో వేధించాడు. పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేశాడు. ఆమె నిరాకరించడంతో గొంతు కోసి మరీ దారుణంగా హతమార్చాడు. హత్య అనంతరం గంటల వ్యవధిలోనే నిందితుడు వెంకటేశ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనతో రెండు గ్రామాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## దళితవాడలో రామాలయం నిర్మాణానికి కమిటీ ఏర్పాటు



**చీరాల, ఏప్రిల్ 10 (క్రైమ్ కౌంటర్):** దళితవాడలో రామాలయం నిర్మించి దళితులను అర్చకులుగా నియమించి ఆలయాన్ని నిర్వహించాలనే స్వతంత్ర సమరయోధుడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఆశయాన్ని కార్యరూపం దాల్చేందుకు చీరాలలో కీలక ముందడుగు పడింది. శుక్రవారం చీరాల రోటరీ భవన ప్రాంగణంలో జరిగిన సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా "శ్రీ కోదండ రామాలయ కమిటీ"ని ఏర్పాటు చేసినట్లు సామాజిక సమరసత జాతీయ కన్వీనర్ శ్యాం ప్రసాద్ తెలిపారు. కమిటీ అధ్యక్షుడిగా జాతీయ సామాజిక సమరసత సహ సంయోజక్, ఆంధ్రప్రదేశ్ మాజీ బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సునీల్ ఇస్కాను ఎంపిక చేశారు. కార్యదర్శిగా బాపట్ల పార్లమెంట్ కన్వీనర్, న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్‌ను నియమించారు. సభ్యులుగా స్వామి వివేకానంద సేవాసమితి అధ్యక్షుడు సర్విశెట్టి సుబ్బరామయ్య, బిట్రా మంగయ్య, పోలూరి శ్యామ్ మోహనరావు (చిలకలూరిపేట)లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ సభ్యుడు మువ్వల వెంకటరమణ, అన్నదాత చిదంబర శాస్త్రి, చీరాల కండ్ కార్యనిర్వాహక్ కొర్నిపాటి మహేష్, బాపట్ల జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు శయల కృష్ణార్జున్, కోట శంకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు. దళిత సమాజానికి ఆధ్యాత్మిక సమానత్వం కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు

## వైసీపీ నేతలది గుంట నక్కల రాజకీయం: కేంద్ర మంత్రి రామ్మోహన్

అయ్యిందని హర్షం వ్యక్తం చేశారు. వంశధార ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పు ఆధారంగా గెజిట్ నోటిఫికేషన్ తెచ్చుకున్నామని.. సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉన్న సమస్య పరిష్కారమైందని తెలిపారు. దీనిపై వైసీపీ నేతలు ఇప్పుడెందుకు మాట్లాడటం లేదని రామ్మోహన్ నాయుడు ప్రశ్నించారు. కేంద్ర మంత్రి అయినా తన మొదటి ప్రాధాన్యత జిల్లా అభివృద్ధికే అని రామ్మోహన్ స్పష్టం చేశారు.

శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్..

త్వరలో నేరడి బ్యారేజ్ పనులు ప్రారంభమవుతాయని.. రైల్వే జోన్ సాధించుకోవటం మరో విజయమంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఉద్దానం ప్రాంతంలోని ఏడు రైల్వేస్టేషన్లను కొత్త రైల్వే జోన్‌లో పెట్టించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. తిరుపతి వెళ్లే భక్తుల కోసం హంసఫర్ ఎక్స్‌ప్రెస్ ఇకపై శ్రీకాకుళం నుంచి బయలుదేరుతుందంటూ ఆయన గుడ్ న్యూస్ చెప్పారు. పలాసలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేశామని.. పొందూరు ఖాదీకి జియో ట్యాగ్ సాధించామనీ వెల్లడించారు. కేంద్రం నుంచి జిల్లాకు అన్ని రకాల సహాయ సహకారాలు అందేలా చూస్తున్నానని రామ్మోహన్ పేర్కొన్నారు.

అభివృద్ధిని వైసీపీ జీర్ణించుకోలేదు..!

జిల్లాలో అభివృద్ధి జరుగుతుంటే వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని కేంద్ర మంత్రి రామ్మోహన్ ఆగ్రహించారు. ప్రజల కోసం పని చేసే నేతలైతే కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేసిన పనులను అభినందించాలని డిమాండ్ చేశారు. అమరావతి రాజధాని బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందడం చరిత్రాత్మక ఘట్టమని ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. అమరావతి బిల్లుకు కాంగ్రెస్ కూడా మద్దతు ఇచ్చిందని.. జగన్ పార్టీ మాత్రం బిల్లు సందర్భంగా పార్లమెంట్ నుంచి వాకౌట్ చేసిందని మండిపడ్డారు. అమరావతి చట్టబద్ధత కోసం సీఎం చంద్రబాబు నాయుడు చాలా కృషి చేశారని చెప్పుకొచ్చారు. రాజధానిగా అమరావతికి రాష్ట్ర ప్రజలు ఎన్నికల ద్వారా సంపూర్ణ మద్దతు ఇచ్చారని చెప్పుకొచ్చారు.

వైసీపీకి ఇంకా బుద్ధి రాలేదు..

అధికారంలో ఉన్నప్పుడు రాజధానిపై జగన్ మూడు ముక్కలాట ఆడారని.. ఇప్పుడూ అదే డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. అమరావతి పూర్తయితే చంద్రబాబు పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్న భయం వైసీపీదని ఆరోపించారు. జాతీయస్థాయిలో చంద్రబాబుది ఓ ప్రత్యేక గుర్తింపని కొనియాడారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకూడదనేది వైసీపీ అజెండా అయితే.. చంద్రబాబుది అభివృద్ధి అజెండా అని పేర్కొన్నారు. ప్రజలు ఛీ కొట్టినా వైసీపీకి ఇంకా బుద్ధి రాలేదని.. చరిత్ర హీనులుగా మిగిలిపోవడం ఖాయమంటూ నిప్పులు చెరిగారు. విశాఖ రాజధాని పేరుతో వైసీపీ నేతలు భూదందా చేశారని ఆరోపించారు రామ్మోహన్ నాయుడు. త్వరలో భోగాపురం ఎయిర్ పోర్టు, మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు పూర్తవుతాయని.. కేంద్రం సహకారంతో రాష్ట్రాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. ఒక పక్క అభివృద్ధి జరుగుతుంటే మరో పక్క వైసీపీ నేతలు గుంట నక్క రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర మంత్రి ఆగ్రహించారు.

## రెయిన్ అలర్ట్..

రాగల మూడు గంటల్లో ఈ క్రింది జిల్లాల్లో ప్రభావం ఎక్కువగా ఉండవచ్చని తెలిపారు. ప్రధానంగా విజయనగరం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే వీలుందని చెప్పుకొచ్చారు. వాతావరణంలో మార్పులు గమనించిన వెంటనే అప్రమత్తమవ్వడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలను అడ్డుకోవచ్చని తెలిపారు. రైతులు, కూలీలు, బహిరంగ ప్రదేశాల్లో ఉండేవారు వాతావరణ శాఖ ఇచ్చే సమాచారాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ప్రఖర్ జైన్ కోరారు.

ప్రజలకు భద్రతా సూచనలు..

పిడుగులు, ఈదురు గాలుల సమయంలో ప్రమాదాలను నివారించడానికి ప్రఖర్ జైన్ ఈ సూచనలు చేశారు.

సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి: వర్షం లేదా పిడుగులు పడుతున్నప్పుడు బయట తిరగవద్దని సూచించారు.

చెట్ల కింద నిలబడొద్దు: పిడుగులు పడే సమయంలో చెట్ల కింద ఆశ్రయం పొందడం అత్యంత ప్రమాదకరమని తెలిపారు. పొలాల్లో ఉన్నవారు కూడా వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.

విద్యుత్ స్తంభాలకు దూరం: విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, తీగలు లేదా ఇనుప కంచెలకు దూరంగా ఉండాలని చెప్పారు.

పశువుల సంరక్షణ: గాలివాన సమయంలో పశువులను, గొర్రెలను బయట చెట్లకు కట్టేయకుండా సురక్షితమైన పాకల్లో ఉంచాలని పేర్కొన్నారు.

ప్రయాణాలు వాయిదా: ఈదురు గాలుల తీవ్రత ఎక్కువగా ఉన్నందున వాహనాలపై ప్రయాణించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## రామాయపట్నం పోర్టు పనులు వేగవంతం.. డ్రెడ్జింగ్, రోడ్డు-రైలు కనెక్టివిటీపై ఫోకస్

**అమరావతి, ఏప్రిల్ 10:** రామాయపట్నం పోర్టు పునరుద్ధరణ, డ్రెడ్జింగ్, అంతర్గత, బాహ్య రోడ్డు, రైలు కనెక్టివిటీని పెంచే ప్రతిపాదనలపై మంత్రివర్గ ఉప సంఘం రెండవ సారి సమావేశమైంది. సచివాలయం రెండవ బ్లాక్‌లో మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్, బీసీ జనార్దన్ రెడ్డి భేటీ అయ్యారు. రామాయపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్టు నిర్మాణ పనుల వేగవంతం, మౌలిక సదుపాయాల మెరుగుదలపై సమావేశంలో మంత్రుల బృందం చర్చించింది. పోర్టుకు సంబంధించి డ్రెడ్జింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, అలాగే అంతర్గత నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని నిర్ణయించింది. పోర్టు నుంచి సరుకు రవాణా సులభతరం చేసేందుకు బాహ్య రోడ్లు, రైలు కనెక్టివిటీని పెంచే ప్రతిపాదనలపై కమిటీ సుదీర్ఘంగా చర్చించింది. రామాయపట్నం పోర్టు అందుబాటులోకి వస్తే దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని, స్థానికులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## విజయవాడలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు




భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని, యాక్టివిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం--2005పై అవగాహన సదస్సు మరియు సభ్యుల పరస్పర సమావేశం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమం విజయవాడ రైల్వే స్టేషన్ సమీపంలోని హోటల్ గోల్డెన్ వే నందు 14/04/2026 ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతుంది. ఈ సందర్భంగా ౘ× యాక్టివిస్ట్స్ అసోసియేషన్ పల్నాడు జిల్లా కన్వీనర్ స్వర్ణ శివ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టంపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించడం, ప్రజల హక్కులపై చర్చించడం మరియు సభ్యుల క్షేత్రస్థాయి అనుభవాలను పంచుకోవడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే వివిధ మార్గదర్శకాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సుకు ౘ× కార్యకర్తలు, యువత మరియు ఆసక్తి గల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజ్ఞానాన్ని పొందాలని కోరారు. పాల్గొనే వారికి భోజన సదుపాయం ఏర్పాటు చేయబడింది. ఇతర వివరాలకు 9951895211, 9849504635, 9700143423, 9848531097, స్వర్ణ శివ: 8008119293 నంబర్లలో సంప్రదించవచ్చు.

## మే 9 వ తేదీన లోక్ అదాలత్- మండల న్యాయ సేవా కమిటీ.

**క్రైమ్ కౌంటర్ నరసరావుపేట ప్రతినిధి (జి.యం.కె)–** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గుంటూరు వారి ఆదేశానుసారం మే నెల తొమ్మిదవ తేదీన నరసరావుపేట మండలం న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబడునని నరసరావుపేట కోర్టుల పరిధిలో ఉన్న అన్ని సివిల్ కేసులను, రాజీ పడదగిన క్రిమినల్ కేసులను, బ్యాంక్ కేసులను, రెవిన్యూ, మోటార్ వాహన ప్రమాద, చెక్ బౌన్స్, భరణం, కుటుంబ తగాదాల మరియు ముందస్తు వాజ్యపు కేసులను కక్షిదారులు పరిష్కరించుకోవచ్చని మండల న్యాయ సేవా కమిటీ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు ఉపయోగించుకొని తమ కేసులను ఈ జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించుకొని తమ ధన సమయాలను ఆదా చేసుకోవాలని, సివిల్ కేసులను లోక్ అదాలత్ లో రాజీ చేసుకున్నట్లయితే కోర్టు ఫీజు వాపసు చేయబడునని మండల న్యాయ సేవా కమిటీ మరియు 13వ అదనపు జిల్లా జడ్జి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## స్థానిక ఎన్నికలపై అప్రమత్తంగా ఉండాలి: మంత్రి లోకేశ్




**అమరావతి, ఏప్రిల్ 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలపై ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. ఈరోజు(శుక్రవారం) మంత్రులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. స్థానిక ఎన్నికలు రాబోతున్నాయని.. అందరు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. కార్యకర్తలను, నేతలను కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు. మంత్రులు అందరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పూర్తిగా అందుబాటులో ఉండాలని మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఎన్ని కార్యక్రమాలు ఉన్నా టీడీపీ కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్‌కు అందుబాటులో ఉండి తీరాల్సిందేనని హుకుం జారీ చేశారు. పార్టీ ముఖ్యమనే విషయాన్ని అందరు గుర్తు పెట్టుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఎందుకంటే పార్టీ కార్యకర్తలు ఇచ్చే విజ్ఞప్తులను మనం పూర్తిస్థాయిలో పరిష్కరించాలని మంత్రి నారా లోకేశ్ మార్గనిర్దేశం చేశారు.

క్రైం కౌంటర్ గుంటూరు

# ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు.






**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రా పూర్తిగా నష్టపోయిందని దానిని సరి చేసేందుకు కూటమి ప్రభుత్వానికి సంవత్సరం పట్టిందన్నారు. దీనిని అధిగమిస్తూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను చేస్తుందన్నారు. అమరావతి రాజధాని హైదరాబాద్ కంటే ధీటుగా అభివృద్ధి చేయాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. అనంతరం గ్రామాలకు లింక్ రోడ్లు,సీసీ రోడ్లు,డ్రైన్ ల నిర్మాణం కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కష్టపడి 182కోట్ల రూపాయలను నిధులు తెచ్చి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేస్తున్నట్టు చెప్పారు. 60వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని క్రోసూరు మండలం ఉయ్యందనలో నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయం పట్టే సమస్యలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న లింక్ రోడ్లను నిర్మించడంతో పాటు డొంక రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు. గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామంలో వీధి లైట్లు,విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పనిచేయాలని సూచించారు. గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పనిచేయాలన్నారు. గ్రామ నాయకులతో సమావేశమై కలిసి కట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. గ్రామంలోని కార్యకర్తల ఇళ్లలో జరిగిన కార్యక్రమాల నేపథ్యం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాలతో మాట్లాడారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్య తలెత్తినా వారికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ఎమ్మార్వో, ఎంపిడిఓ,మండల,గ్రామ అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా





**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** ముందుగా ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి వారు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసినారు రాష్ట్ర అధ్యక్షులు బుల్ల రాజారావు పిలుపుమేరకు శుక్రవారం క్రోసూరులో ఆయన చిత్రపటమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం రాష్ట్ర ఆనర్బల్ చైర్మన్ సేవరత్న గార్లపాటి దాసు మాట్లాడుతూ మహారాష్ట్రకు చెందిన ప్రముఖ భారతీయ సంఘసంస్కర్త. విద్యావేత్త మరియు అణగారిన వర్గాల వారి సమానత్వం కోసం తన జీవితాన్ని ధారబోసి ఆ కాలంలో భారత సమాజాన్ని పీడిస్తున్న దురాచారాలపై పోరాడటానికి చేసిన కృషికి గుర్తింపుగా సంఘసంస్కర్త విఠ్రావు కృష్ణాజి వందేకర్ జ్యోతిరావు పూలే మరణానికి ముందే మహాత్మా బిరుదును ప్రధానం చేసినారు ఆనాటి నుండి ఈనాటి వరకు భారతదేశ ప్రజలు జ్యోతిరావు పూలేనీ మహాత్మాగా కొనియాడు చున్నారు ఆయన ఆశయాలను మనం కూడా కొనసాగిద్దామని గార్లపాటిదాసు అన్నారు. ఈ కార్యక్రమంలో ఘనంగా నివాళులు అర్పించిన వారు ఆర్.ఎం.పి డాక్టర్ కోటి. ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి పల్నాడు జిల్లా అధ్యక్షులు చిలకా భాస్కరరావు. పెదకూరపాడు నియోజకవర్గ అధ్యక్షులు కంచర్ల అచ్యుతరావు. జిల్లా ఉపాధ్యక్షులు కొంపెర్ల రోశయ్య. ఏపీ చర్మకారుల సేవా సంఘం అచ్చంపేట మండల అధ్యక్షులు ఇమ్మానియేలు. బీసీ నాయకులు దమ్మాలపాటి ఆంజనేయులు. షేక్ ఆస్సాన్ అహ్మద్.ఎస్సీ నాయకులు శిఖ తిమోతి. చిర్ర భాస్కరరావు. బండారు ఎరుకులయ్య మొదలగువారు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే నిర్వహించిన ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** గుంటూరు జెకెసి కాలేజీ రోడ్డులో ఉన్న తాడికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ . ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు . పలువురి అర్జీదారుల సమస్యలపై అక్కడిక్కడే అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కారం చూపారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలు పోషణ పక్వాడ కార్యక్రమాలను విజయవంతం చేయాలి-సి డి పి ఓ ఝాన్సీ




**వేటపాలెం ఏప్రిల్ 10 (క్రైమ్ కౌంటర్)** అంగన్వాడీ కార్యకర్తలు పోషణ పక్వాడ పక్షోత్సవాలను విజయవంతం చేయాలని సిడిపిఓ తిరుమల శెట్టి ఝాన్సీ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సముదాయంలోని ఐసిడిఎస్ సమావేశ మందిరంలో జరిగిన ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలతో నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పందిళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఎస్ జయకుమార్ మాట్లాడుతూ పోషకాహార లోపం మరియు ఊబకాయం పిల్లల పట్ల తీసుకోవాల్సిన వైద్య పరమైన చికిత్స మరియు పోషకాహారము మరియు పరిశుభ్రత గురించి అంగన్వాడి కార్యకర్తలకు వివరించడమైనది .తదుపరి ప్రథమ కోఆర్డినేటర్ త్రివేణి మాట్లాడుతూ ఆట ఆధారిత కార్యక్రమాల గురించి వివరించినారు. పీఎం ఎం.వి. వై కి సంబంధించి రిజిస్ట్రేషన్ లు , సి ఎఫ్ ఎం ఎస్ ఐడి మరియు వీసీ నందు జరిగిన విషయాలను,పోషణ ట్రాకర్ కి సంబంధించి రిజిస్ట్రేషన్స్, మైగ్రేషన్ ల గురించి మైగ్రేషన్ చేయడం వలన కలిగే ఇబ్బందుల గురించి అంగన్వాడి కార్యకర్తలకు బిపిసి వివరించినారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్, ప్రథమ కోఆర్డినేటర్ త్రివేణి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు 50 సంవత్సరాలుగా పింఛను సిపిఐ డిమాండ్





**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** క్రోసూరు మండలం తాసిల్దార్ ఆఫీస్ వద్ద సిపిఐ గడపగడప కార్యక్రమం భాగంగా అర్హులైన వారందరికీ నిరుపేదలకు నివే స్థలాలు దరఖాస్తు చేసుకున్న వారి సర్వే చేయించాలని రేషన్ కార్డులు కొరకు దరఖాస్తు చేసుకున్న వారిని రేషన్ కార్డు ప్రింట్ అవుట్ ఇవ్వాలని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఎస్సీ ఎస్టీ బీసీలకు 50 సంవత్సరాలకే పింఛను అమలు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో క్రోసూరు తాసిల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా చేపట్టి క్రోసూరు తాసిల్దార్ గారు క్యాంపు భాగంగా వెళ్లడంతో ఆఫీసర్ సీనియర్ అసిస్టెంట్ నాగరాజు గారికి మెమోరా అందజేసి ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా సిపిఐ పెదకూరపాడు నియోజకవర్గ మునుగోడు శ్రీనివాసరావు గారు క్రోసూరు మండలం సిపిఐ కార్యదర్శి పోతుగంటి నాగేశ్వరరావు సిపిఐ శాఖ కార్యదర్శి పసుపులేటి యాదగిరి నీరుకొండ కోటేశ్వరరావు నల్లబోతుల వెంకటేశ్వర్లు షేక్ చిన్న జానీ తదితరులు పాల్గొన్నారు

## ఇటు చదువులు అటు భాషా ప్రావీణ్యం





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పంజాబీ చాలా తేలికైన,అందమైన భాష అని, కొన్ని మెలకువలతో నేర్చుకోవడం సులువని పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలంలోని 75త్యాళ్ళూరు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పంజాబీ నేర్చుకునే విధానంపై విద్యార్థులకు నిర్వహిస్తున్న వర్క్ షాప్ లో ఇన్స్ట్రక్టర్ సిహెచ్.నిఖిల్ అన్నారు. జాతీయ ఐక్యతను బలోపేతం చేయడానికి భిన్నత్వంలో ఏకత్వాన్ని పెంపొందిస్తూ, రాష్ట్రాల మధ్య అవగాహన మరియు పరస్పర గౌరవాన్ని పెంచాలనే లక్ష్యంతో "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" ను పీఎం శ్రీ హైస్కూలల్లో ప్రవేశపెట్టారు. ఈ పథకం కింద ఒక రాష్ట్రం మరొక రాష్ట్రంతో జతకట్ట బడుతుంది. మన రాష్ట్రం పంజాబ్ తో జతకట్టి, వారి భాష,కళ, ఆహారం, పర్యాటకం మరియు సంప్రదాయాలను విద్యార్థులు నేర్చుకుంటారు. 75త్యాళ్ళూరు పీఎం శ్రీ హైస్కూల్ విద్యార్థులకు పంజాబీ భాషలో శిక్షణ ఇస్తున్నారు.వారాల పేర్లు, కుటుంబం, బంధువులు, నిత్యావసర వస్తువులు, వ్యవహారిక భాషలో ఎక్కువగా వాడే పద జాలంపై పట్టు సాధించేలా వారికి తర్ఫీదునిస్తున్నారు. రోజూ పాఠశాలలో సాధన చేయించడం వల్ల మంచి ఫలితాలొస్తున్నాయని ఉపాధ్యాయులంటున్నారు. చిన్న వయస్సులో నేర్చుకోవడం వల్ల జీవితాంతం వారికి ఉపకరిస్తుందని చెబుతున్నారు. భవిష్యత్తులో వారు ఇతర రాష్ట్రాలకు వెళ్లినప్పుడు ఎంతో సౌలభ్యంగా ఉంటుందన్నారు. రాష్ట్ర భాష తెలుగును నేర్చు కుంటూ దేశ భాష అయిన హిందీని గౌరవిస్తూ ఇతర రాష్ట్ర భాషలను అధ్యయనం చేయటం ఎంతో ఉపయోగకరమని అని,భాషలపై పట్టు సాధించడంతో అంతర దృష్టి, జ్ఞాపకశక్తి,వివేచన శక్తి పెరుగుతాయని,వాటి మధ్య ఉన్న సారూప్యతను అర్థం చేసుకోగలుగుతారని, పర భాషలో పలకరిస్తూ చదువులో రాణిస్తారని హెచ్.ఎం ఎ.శ్రీనివాస రెడ్డి అన్నారు.

# కొలిమిగుండ్లలో నిరుపేదలకు ముద్ర రుణాల కోసం వినతి



క్రైమ్ కౌంటర్ న్యూస్ : కొలిమిగుండ్ల కొలిమిగుండ్ల: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముద్ర రుణాలను నిరుపేదలకు విస్తృతంగా అందించాలని కోరుతూ అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ నేషనల్ వైస్ చైర్మన్ ఆర్. కంబగిరి స్వామి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ కొలిమిగుండ్ల బ్రాంచ్ మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న వ్యాపారాలు ప్రారంభించేందుకు మరియు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ముద్ర రుణాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువత, మహిళలు ఈ పథకం ద్వారా ఆర్థికంగా స్థిరపడే అవకాశముందని పేర్కొన్నారు. అందువల్ల అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణాలు మంజూరు చేయాలని, అవసరమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని బ్యాంక్ అధికారులను కోరారు. బ్యాంక్ మేనేజర్ వినతిపత్రాన్ని స్వీకరించి, సంబంధిత విషయాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.






# శనగలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : ఈ సంవత్సరం ఎక్కువగా పల్నాడు జిల్లాలో శనగ పంటను రైతులు పండించారు. మొన్నటిదాకా కొనుగోలు చేసిన ప్రభుత్వం అర్ధాంతరంగా శనగలను కొనడం ఆపేసింది దానితో దిక్కుతోచని పరిస్థితిలో రైతులు ఉన్నారు. ఇటీవల ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రానికి శనగలను మద్దతు ధరలతో కొనాలని లేఖ రాశారు . ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో శనగలను రైతులు పొలాల్లోనే నిల్వ ఉంచుతున్నారు. తద్వారా అకాల వర్షాలతో చేతికి వచ్చిన పంట అంతా వర్షానికి తడిసి పంట పాడైపోతుంది రైతులు వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .

# విశ్వబ్రాహ్మణ కమిటీ ప్రమాణ స్వీకారం

## అధ్యక్ష,కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చదలవాడ



క్రైమ్ కౌంటర్ :నరసరావుపేటప్రతినిధి (జి.యం.కె)– పట్టణంలోని స్థానిక సాయి గ్రాండ్ రెసిడెన్సిలో విశ్వ బ్రాహ్మణ పల్నాడు జిల్లా అధ్యక్షులు సుతారం వాసు ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ సంఘీయుల సమక్షంలో నరసరావుపేట పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో అధ్యక్ష కార్యదర్శులుగా వేములూరి రాంబాబు, బొప్పూడి సాయి ఏకగ్రీవంగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులకు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. విశ్వకర్మలు వారి వృత్తులకు సంబంధించి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బీసీల అభ్యున్నతికి పాటుపడుతున్నారని తెలిపారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం తరపున గౌరవించుకుంటూ ఎమ్మెల్యే అరవింద బాబుకు ఘనంగా సన్మానం చేశారు. సుతారం వాసు మాట్లాడుతూ నరసరావుపేటలో ఏకీకృత సంఘం ఏర్పాటైనందుకు ఆనందంగా ఉందని ఇప్పటివరకు అందరి సహకారంతో సంఘం తరపున తలపెట్టిన కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందని పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాలను కొనసాగించేందుకు నూతన కమిటీ అధ్యక్షులు వేములూరి రాంబాబు, ప్రధాన కార్యదర్శి బొప్పూడి సాయిలకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘీయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రవీణ్ ను కలిసిన వైద్యాధికారులు





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వైద్యాధికారులు పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు, దొడ్లేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వైద్యాధికారులుగా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ను క్రోసూరు మండలం ఉయ్యందన లో ఎమ్మెల్యే అని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా వైద్య అధికారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సకాలంలో వైద్య సేవలు అందించాలని ఆయన అభిలాషించారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో వైద్యాధికారులు రవికుమార్, అనిల్ కుమార్, మేరీ శ్రీలత, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్, సి హెచ్ ఓ అమీర్ తదితరులు ఉన్నారు

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన సమస్యలను తక్షణమే పరిషరించాలి-అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే చదలవాడ.



క్రైమ్ కౌంటర్ నరసరావుపేట ప్రతినిధి (జి.యం.కె)– నియోజకవర్గ ప్రజల కష్టాలను తీర్చి వారికి అండగా నిలవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆయన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత,సామాజిక సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ప్రధానంగా భూ సమస్యలు,రేషన్ కార్డులు,పెన్షన్లు మరియు స్థానిక మౌలిక సదుపాయాలకు సంబంధించిన సుమారు 30 అర్జీలను బాధితులు ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వారం రోజుల్లోగా పూర్తిస్థాయి విచారణ జరిపి త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో ఉన్న ప్రతి సమస్యకు న్యాయం జరిగేలా చూడాలని బాధితులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి కార్యాలయం వరకు రావడం చూస్తుంటే వారి ఇబ్బందులు అర్థమవుతున్నాయని అధికారుల సమన్వయంతో ప్రతి సమస్యను పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగే వరకు నేనే స్వయంగా పర్యవేక్షిస్తాను అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు బాధితులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ కేసును చేదించిన కల్వకుర్తి పోలీసులు...

## నిందితులపై కేసు నమోదు రిమాండ్ కు తరలింపు...

## అభినందించిన జిల్లా ఎస్పీ...



నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి:– గత నెల 19వ తేదీ నాడు జిల్లెల గ్రామంలో జరిగినటువంటి చైన్ స్నాచింగ్ కేసును కల్వకుర్తి పోలీసులు ఛేదించడం జరిగింది. ఇట్టి కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేయడం జరిగింది.

1.పాముల చంద్రశేఖర్ తండ్రి వెంకటయ్య వయస్సు 27 సంవత్సరాలు వృత్తి డ్రైవింగ్ నివాసము కుమ్మరి బస్తి అత్తాపూర్ రాజేంద్రనగర్ హైదరాబాద్ స్వగ్రామం రాచూరు విలేజ్ వెల్దండ మండలం

2.మేకల రవి తండ్రి బాలకృష్ణ వయసు 30 సంవత్సరాలు వృత్తి కారు డ్రైవరు నివాసము అత్తాపూర్ రాజేంద్రనగర్ హైదరాబాద్ స్వగ్రామం మాదారం గ్రామం, మరికల్ మండలం నారాయణపేట జిల్లా. వీరు ఇరువురు కలిసి గత నెల 19వ తేదీ నాడు జిల్లెల్లా గ్రామానికి చెందినటువంటి ఎముక జంగమ్మ మరియు వారి భర్త ఇరువురు కూడా తమ యొక్క మేకలను గొర్రెలను మేపుకొని సాయంత్రం సుమారు ఆరున్నర గంటల సమయంలో ఇంటికి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో పై తెలిపిన దుండగులు జంగమ్మ వద్దకు వచ్చి బొమ్మ మ్మరాశి పల్లి గ్రామానికి వెళ్ళేటటువంటి దారి ఎక్కడ ఉందని అడిగి ఆమె సమాధానం చెబుతుండగా అకస్మాత్తుగా ఆమె మెడలోని సుమారు ఐదు తులాల పుస్తెలు మరియు పత్తీలు లాక్కొని తమ యొక్క బైక్ పైన పారిపోవడం జరిగింది. ఇట్టి సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి సాంకేతిక ఆధారాలతో సాక్షాలను సేకరించి, నిందితులు ఈరోజు కల్వకుర్తికి మళ్ళీ నేరం చేసే ఉద్దేశంతో రావడంతో నిందితులను శుక్రవారం కల్వకుర్తిలో అరెస్టు చేయడం జరిగింది. వీరి వద్దనుండి మూడు తులాల బంగారు చైను మరియు రెండు గ్రాముల పుస్తెన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది మరియు ఒక కారును కూడా స్వాధీనం చేసుకోవడం జరిగింది . నిందితులను అరెస్టు చేసి న్యాయస్థానం ముందు ప్రవేశ పెట్టడం జరిగింది . న్యాయస్థానం నిందితులకు 14 రోజుల జ్యూడిషియల్ రిమాండ్ విధించడం జరిగింది . ఇట్టి కేసులో నిందితులను చాకచక్యంగా అరెస్టు చేసి బంగారం రికవరీ చేసినందుకు సిబ్బందిని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ మరియు కల్వకుర్తి డిఎస్పి సాయిరెడ్డి వెంకటరెడ్డి. సిఐ నాగార్జున. ఎస్సైలను అభినందించడం జరిగింది.



# పత్రికలపై భౌతిక దాడులు మంచిది కాదు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

చిత్తూరు సెంట్రల్, ఏప్రిల్ 10 'మీడియాలో వచ్చిన వార్తల పట్ల అభ్యంతరాలు ఉన్నప్పుడు నిరసన తెలియజేయవచ్చు. అంతేకానీ భౌతిక దాడులకు పాల్పడడం ఎవరికీ మంచిది కాదు' అని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు. గురువారం చిత్తూరులోని ఎన్‌పీ సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాల 44వ వార్షికోత్సవం జరిగింది. కార్యక్రమానికి హాజరైన ఆయన మీడియాతో మాట్లాడారు. 'సమాజంలో ప్రతి ఒక్కరూ పత్రికలపట్ల బాధ్యతగా



వ్యవహరించాలి. పత్రికలో ఏదైనా అసత్యకరమైన, అవమానకరమైన వార్తవస్తే ఖండించే అవకాశం ప్రజాస్వామ్యంలో ఉంది. నిరసన శాంతియుతంగా ఉండాలి' అని పేర్కొన్నారు.

క్రైం కౌంటర్ ప్రకాశం

శనివారం 11 ఏప్రిల్ 2026

## ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




క్రైమ్ కౌంటర్ న్యూస్... మార్కాపురం జిల్లా...కొమరోలు పట్టణంలోని ఆంజనేయస్వామి గుడి 4 రోడ్ల కూడలి వద్ద చలివేంద్రాన్ని ఎస్ఐ నాగరాజు శుక్రవారం ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు ఎస్సై అన్నారు. అత్యంత రద్దీగా ఉన్న ప్రాంతంలో ప్రజలకు దాహాన్ని తీర్చేందుకు మట్టికుండల్లో చల్లటి నీటిని ఏర్పాటు చేశామని ప్రజలు ఈ చలివేంద్రాన్ని వినియోగించుకొని తమ దాహాన్ని తీర్చుకోవాలని ఎస్ఐ నాగరాజు విజ్ఞప్తి చేశారు......

## టీచర్లకు వార్నింగ్ అధికారులకు ఫిర్యాదు



గుడ్లూరు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,మండలం లోని తెట్టులోని జిల్లా పరిషత్ హైస్కూల్ ను ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి క్లాస్ రూమ్, వంటగది పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్నం భోజనం, మెనూ అమలు, ఇతర సౌకర్యాలపై వారినుంచి సమాధానాలను రాబట్టారు.ఒకటి నుంచి 9 తరగతుల వరకు 128 మంది విద్యార్థులు చదువుతుండగా, ఆయన తనిఖీ సమయంలో 100 మంది లోపే ఉన్నారు. కానీ విద్యార్థులందరూ 100% హాజరైనట్లు అటెండెన్స్ వేసినట్లు గుర్తించారు. దీంతో ఆయన ఉపాధ్యాయులు, హెచ్ఎం చిన్నయ్య పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరికీ అటెండెన్స్ ఎందుకు వేశారని నిలదీయడంతో టీచర్లు నీళ్లు నమిలారు.

కొంతమంది పిల్లలు వచ్చి వెళ్లిపోయారని, మరి కొంతమంది ఇంకా రాలేదని. ఉపాధ్యాయులు పొంతన లేని సమాధానాలు చెప్పడంపై ఆయన వారిని మందలించారు. ఎమ్మెల్యే వెంటనే డి ఈ ఓ బాలాజీరావుకు ఫోన్ చేసి, ఉపాధ్యాయుల తీరుపై ఫిర్యాదు చేశారు.ఇలాంటి విషయాలపై అప్పుడప్పుడు ఎందుకు తనిఖీ చేయడం లేదని పేరెంట్ టీచర్స్ అసోసియేషన్ చైర్మన్ రియాజ్, స్థానిక నేతలను ఆయన ప్రశ్నించారు. ఇకనుంచి హైస్కూల్ లో పరిస్థితులను నిత్యం గమనిస్తూ ఉండాలని సూచించారు.హైస్కూల్ భవనం పైఅంతస్తులో నిర్మాణం అసంపూర్తిగా ఉండటంవల్ల క్లాస్ రూములు సరిపోవటం లేదని విద్యార్థినులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఆయన స్పందిస్తూ వేసవి సెలవులు అనంతరం బడులు తెరిచేలోగా పనులను పూర్తి చేయిస్తానని తెలిపారు.

## ఏఐటియుసి జిల్లా కోశాధికారిగా పాలపర్తి మస్తాన్ రావు ఎంపిక.



పామూరు, ఏప్రిల్ 10, క్రైం కౌంటర్ మార్కాపురం జిల్లా కనిగిరి పట్టణంలోనీ అంగరంగ వైభవంగా జరిగిన ఏఐటీయూసీ ప్రధమ మహాసభ ను బుధవారం నిర్వహించారు. నూతన ఏఐటియుసి కమిటీ ఎంపిక చేయడం జరిగినది. ఏఐటీయూసీ జిల్లా కోశాధికారిగా పామూరు పట్టణానికి చెందిన ఏఐటీయూసీ నాయకులు పాలపర్తి మస్తాన్ రావు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాలపర్తి మస్తాన్ రావు మాట్లాడుతూ ఏఐటీయూసీ నాయకులకు, సిపిఐ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రథోత్సవం నేపథ్యంలో ట్రాఫిక్ మార్పులు ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి



క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా... మార్కాపురం పట్టణంలో జరుగుతున్న శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రేపు నిర్వహించనున్న రథోత్సవం దృష్ట్యా పట్టణంలో భారీగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉంది. వివిధ స్వచ్ఛంద సంస్థలు, ధార్మిక సంస్థలు, రాజకీయ పార్టీలు ఏర్పాటు చేస్తున్న ఎలక్ట్రికల్ ప్రభలు, సాంస్కృతిక కార్యక్రమాలు, డయాస్‌లు కారణంగా ప్రధాన రహదారులపై రద్దీ పెరగనుంది.

ఈ నేపథ్యంలో పోలీస్ శాఖ ఉన్నతాధికారులు, ఆర్‌టీసీ అధికారులు కలిసి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

కంభం బస్టాండు నుంచి కంభం వైపు వెళ్లే బస్సులు తర్లుపాడు మార్గం లేదా చెరువు కట్ట మీదుగా బైపాస్ మార్గం ద్వారా మళ్లించబడతాయి.

దోర్నాల రోడ్డు మార్గాన వెళ్లే బస్సులు కూడా చెరువు కట్ట మీదుగా బైపాస్ ద్వారా దోర్నాల వైపు మళ్లించబడతాయి.ప్రయాణికులు మరియు ప్రజలు ఈ మార్పులను గమనించి ముందస్తుగా ప్రయాణ ప్రణాళికలు చేసుకోవాలని అధికారులు సూచించారు. అలాగే ట్రాఫిక్ నియంత్రణలో పోలీస్, ఆర్‌టీసీ అధికారులకు సహకరించాలని కోరారు. మనం అందరం కలిసి శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలను ఎటువంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా నిర్వహించుకుందాం అని అధికారులు ఆకాంక్షించారు.....

## సోషల్ మీడియాలో నకిలీ ప్రొఫైల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు,ఐపీఎస్.,



క్రైమ్ కౌంటర్ న్యూస్ .... ప్రకాశం జిల్లా.... సోషల్ మీడియాలో తెలిసిన వ్యక్తుల నుండి డబ్బులు "అత్యవసరం" అంటూ డబ్బులు అడిగితే వెంటనే స్పందించకండి,

ముందుగా ఫోన్ చేసి నిర్ధారించుకోండి.

సామాజిక మాధ్యమాల్లో అకౌంట్ల ప్రొఫైల్‌ను లాక్ చేసి ఉంచడం మరింత భద్రతకు మంచిది: జిల్లా ఎస్పీ. సాంకేతికత పెరుగుతున్న కొద్దీ కొత్త రకాల మోసాలు వెలుగులోకి వస్తున్నాయని, కొందరు సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ అకౌంట్లకు నకిలీ ప్రొఫైల్స్ సృష్టించి ప్రజలను మోసం చేస్తున్నారని ఎస్పీ తెలిపారు. ఈ తరహా నేరాలకు పాల్పడుతున్న వారు ముందుగా ఫేస్‌బుక్‌లోకి ప్రవేశించి, ప్రైవసీ సెట్టింగ్స్ లేని ఖాతాల వివరాలను సేకరించి, ఆ వ్యక్తుల పోస్టులు మరియు గుర్తింపు పరిశీలిస్తారు. అనంతరం ఆ ఖాతాల్లో ఉన్న ఫోటోలను డౌన్‌లోడ్ చేసి, వాటిని ప్రొఫైల్ ఫోటోలుగా ఉపయోగించి నకిలీ ఖాతాలు సృష్టిస్తారు. తర్వాత ఆ నకిలీ ఖాతాల ద్వారా ఫ్రెండ్స్ లిస్టులో ఉన్న వారికే మళ్లీ ఫ్రెండ్ రిక్వెస్టులు పంపుతారు. దీనివల్ల, ఎదుటి వారు అదే వ్యక్తి మరో ఖాతా తెరిచారని భావించి ఆ రిక్వెస్టులను అంగీకరిస్తున్నారని ఎస్పీ గారు తెలిపారు.తర్వాత ఆ నకిలీ ఖాతాలను వినియోగిస్తూ కొన్నాళ్లు కొత్త ఫ్రెండ్స్‌తో చాటింగ్ చేసి, అనంతరం వివిధ కారణాలు చెబుతూ తమకు అత్యవసరంగా కొంత డబ్బు కావాలని, కొన్ని గంటల్లోనే తిరిగి ఇస్తామని చెప్పి తెలిసిన వారిని ఆన్‌లైన్ చెల్లింపు యాప్‌లకు డబ్బులు పంపాలని కోరుతున్నారని తెలిపారు. ఆ సందేశాలను నమ్మి నిజంగా అవసరమై డబ్బులు అడుగుతున్నారనే భావనతో వారు చెప్పిన ఆన్‌లైన్ చెల్లింపు యాప్‌లకు డబ్బులు పంపితే, వాటిని సైబర్ నేరగాళ్లు దోచుకుంటున్నారని, కాబట్టి ఫేక్ ప్రొఫైల్ మోసాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. ఫేసుబుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ అకౌంట్ ల ద్వారా డబ్బులు అడిగితే సంబంధిత వ్యక్తులకు ఫోన్ చేసి నిర్ధారించుకోవాలి లేదా పోలీసులకు సమాచారం అందించాలి లేదా హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ఞఞఞ.ఛ్ఎవతీఛతీఆఎవ.ఠ్రశీజ.ఱఅ లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ , ప్రజలకు సూచించారు.....

## వైద్యపరీక్షలనునిర్వహించాలి!



క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్ ,డివిజన్ పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ హెల్త్ సెంటర్స్ వైద్యాధికారులకు సూపర్వైజర్లకు తూర్పు వడ్డిపాలెం అర్బన్ హెల్త్ సెంటర్ లో ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏ ఎన్ ఎమ్,ఆశ కార్యకర్త ద్వారా హౌస్ హోల్డ్ సర్వే నిర్వహించి అర్హులైన దంపతులను గుర్తించి అందరికీ ఆభా ఐడీలు జనరేట్ చేసిన తర్వాత గర్భవతులను రిజిస్ట్రేషన్ చేయించాలని సూచించారు .ప్రతిరోజు జరిగే ఓపి విభాగంలో కనీసం 50 నుండి 60 మందికి ,ఈ హెచ్ ఆర్ నమోదు చేయాలని చెప్పారు. ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా వచ్చే నాలుగు రకాల అంశాల గురించి పేషెంట్లకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు , అన్ని జాతీయ ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువయ్యేలా వైద్యాధికారులు సూపర్వైజర్లు పర్యవేక్షణ చేయాలని చెప్పారు , అటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షేత్రస్థాయిలో జరిగే కొలబద్ధ సేవలను అన్నింటిని ప్రామాణికంగా పరిగణలోకి తీసుకొని త్వరలో జిల్లా లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ర్యాంకింగ్స్ ఇవ్వడం జరుగుతుందని సూచించారు . ముఖ్యంగా 104 సంచార చికిత్స కార్యక్రమం లో భాగంగా హాజరై ఉదయం 9:30 గంటలకు జియో లోకేషన్ ఫోటో షేర్ చేయాలని తెలిపారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలు,స్కూళ్లలో బాల బాలికలందరికీ రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ద్వారా వైద్య పరీక్షలను పూర్తి చేయాలని ఎఫ్ డి పి నోడల్ అధికారి డాక్టర్ వి.శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు , డాక్టర్ నబి ఈ హెచ్ ఆర్ స్వర్ణాంధ్ర పోర్టల్ నోడల్ ఆఫీసర్, యం.వి. ప్రసాద్ బాబు స్టాటికల్ ఆఫీసర్ , శ్రీనివాస్ ఇన్చార్జి డెమో , కే వి సుబ్బలక్ష్మి డి పి ఓ , టి. శ్రీధర్ యం ఐ ఎస్,కందుకూరు ఉప జిల్లా వైద్య అధికారిని డాక్టర్ ఊర్మిళాదేవి , డాక్టర్ పి రమేష్ , వైద్యాధికారులు సూపర్వైజర్లు పాల్గొన్నారు .

## కేసు రికార్డులను థర్డ్ పార్టీ కోరలేరు



అమరావతి, ఏప్రిల్ 10 క్రైమ్ కౌంటర్ న్యూస్): ముఖ్యమంత్రి చంద్రబాబు తదితరులపై నమోదైన మద్యం పాలసీ కేసు రికార్డులను అందజేయాలంటూ కేసుతో సంబంధం లేని థర్డ్ పార్టీ కోరలేరని సీఐడీ తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ పేర్కొన్నారు. కేసులో పోలీసులు దాఖలు చేసే చార్జిషీటు, తుది నివేదిక పబ్లిక్ డాక్యుమెంట్లు కావన్నారు. ఇందుకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పులు కూడా ఉన్నాయని గురువారం హైకోర్టుకు నివేదించారు. 2014-19 మధ్య లిక్కర్ పాలసీ రూపకల్పనతో ప్రభుత్వ ఖజానాకు నష్టం చేశారని నాటి సీఎం చంద్రబాబు, మంత్రి కొల్లు రవీంద్ర తదితరులపై సీఐడీ నమోదు చేసిన కేసును మూసివేస్తూ ఇచ్చిన ఉత్తర్వుల సర్టిఫైడ్ కాపీ ఇచ్చేందుకు విజయవాడ ఏసీబీ కోర్టు నిరాకరించడాన్ని సవాల్ చేసూ దాఖలైన పిటిషన్‌కు విచారణార్హత లేదన్నారు. వ్యాజ్యం విచారణార్హతపై మొదట వాదనలు వినాలని కోరారు. ఈ వివరాలు పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి.. కేసుకు సంబంధించిన వివరాలు సమర్పించాలని సీఐడీని ఆదేశించారు. తదుపరి విచారణను 17వ తేదీకి వాయిదా వేశారు.



## 200 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం.

**క్రైమ్ కౌంటర్ న్యూస్ ...మార్కాపురం జిల్లా....** కొమరోలు మండలం యర్రగుంట్ల గ్రామం అటవీ ప్రాంతంలో నాటు సారా బట్టీల పైన ఎక్సైజ్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. 200లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లుగా గిద్దలూరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జయరావు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ సబ్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు......

## వైసీపీ నేత హైటెక్ మోసం.. ఆందోళనలో బాధితులు

**అనంతపురం జిల్లా, ఏప్రిల్ 10** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో వెలుగుచూసిన ఈ హైటెక్ మోసం ఉదంతం స్థానికంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ఏకంగా లక్షల కోట్లు తన ఖాతాలో ఉన్నాయని నమ్మించి, కోట్లాది రూపాయల వసూళ్లకు పాల్పడిన వైసీపీ నేత వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా వందలు, వేలల్లో మోసాలు వింటుంటాం.. కానీ ఇక్కడ ఒక నేత ఏకంగా తన బ్యాంక్ ఖాతాలో రూ. 7 లక్షల కోట్లు ఉన్నాయంటూ సృష్టించిన నకిలీ పత్రాలు చూసి జనం అవాక్కవుతున్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గానికి చెందిన వైసీపీ నేత ఎర్రిస్వామి ఈ భారీ స్కామ్‌కు తెరదీశారు.

నకిలీ పత్రాలే పెట్టుబడి..

ఎర్రిస్వామి తన వద్ద అపారమైన ధనం ఉందని నమ్మించేందుకు అత్యంత పకడ్బందీగా వ్యవహరించారు. తన బ్యాంక్ ఖాతాలో రూ.7 లక్షల కోట్ల బ్యాలెన్స్ ఉన్నట్లు ఒక ఫోర్జరీ స్టేట్‌మెంట్‌ను తయారు చేశారు. ఈ భారీ మొత్తాన్ని విత్‌డ్రా చేసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి అనుమతి లభించినట్లుగా తప్పుడు పత్రాలను సృష్టించారు. 'ఈ డబ్బు డ్రా చేయడానికి కొంత ప్రాసెసింగ్ ఫీజు కట్టాలి, ప్రస్తుతం నా దగ్గర డబ్బు లేదు. మీరు ఇప్పుడు నాకు సాయం చేస్తే, డబ్బు డ్రా అయిన వెంటనే మీకు భారీగా వాటా ఇస్తాను' అంటూ అమాయకులకు వైసీపీ నేత ఆశ చూపించారు.

రూ. 3 కోట్ల వసూళ్లు..

వైసీపీ నేత ఎర్రిస్వామి మాయమాటలు నమ్మిన పలువురు బాధితులు.. తమ వద్ద ఉన్న డబ్బును, అప్పులు చేసి మరి ఆయనకు సమర్పించారు. ఇప్పటివరకు సుమారు రూ.3 కోట్లకు పైగా వసూలు చేసినట్లు సమాచారం. రోజులు గడుస్తున్నా డబ్బు రాకపోవడంతో బాధితులు నిలదీశారు.

విస్తుపోయే నిజాలు..

ఈ వ్యవహారంపై బ్యాంకు అధికారులను స్పష్టత కోరగా విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. సదరు వైసీపీ నేత చూపించిన స్టేట్‌మెంట్‌కు, తమ బ్యాంకుకు ఎటువంటి సంబంధం లేదని అధికారులు స్పష్టం చేశారు. అవి పక్కాగా సృష్టించిన నకిలీ పత్రాలని వారు తేల్చేశారు. ఈ వ్యవహారం జిల్లా అంతటా చర్చనీయాంశంగా మారినప్పటికీ, ఇప్పటివరకు తమకు అధికారికంగా ఎవరూ ఫిర్యాదు చేయలేదని పోలీసులు చెబుతున్నారు. బాధితులు తమ డబ్బు తిరిగి రాదనే నిరాశతోనో లేదా భయంతోనో ఫిర్యాదు చేయడానికి వెనకాడుతున్నట్లు తెలుస్తోంది. రాజకీయ పలుకుబడిని అడ్డుపెట్టుకుని ఇలాంటి మోసాలకు పాల్పడే వారిని అసలు నమ్మొద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఏ వ్యక్తి ఖాతాలోనైనా లక్షల కోట్లు ఉండటం, దానికి ఆర్బీఐ నేరుగా వ్యక్తిగత అనుమతులు ఇవ్వడం వంటివి అసాధ్యమని గుర్తించాలని పోలీసులు కోరారు.

## నటి రేణు దేశాయ్‌పై అసభ్యకర పోస్టులు

### నకిలీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా సృష్టించిన నిందితుడు విశాఖలో అరెస్టు చేసిన సైబరాబాద్ పోలీసులు

**హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 10** సోషల్ మీడియాలో నటి రేణు దేశాయ్‌పై అసభ్యకర, అభ్యంతరకర వ్యాఖ్యలు పోస్టు చేసిన వ్యక్తిని సైబరాబాద్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... విశాఖకు చెందిన ఇదాదాసు అప్పారావు ఇటీవల నటి రేణుదేశాయ్‌కు సంబంధించిన ఓ రీల్‌ను చూశాడు. అనంతరం నకిలీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను సృష్టించాడు. దాని ద్వారా నటిపై అసభ్యకర, దూషణాత్మక వ్యాఖ్యలను పోస్టు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసిన సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు విశాఖపట్నంలో అతణ్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ పోలీసులు సోషల్ మీడియా వినియోగదారులకు పలు సూచనలు చేశారు. 'సోషల్ మీడియాలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అసభ్యకర వ్యాఖ్యలు పోస్టు చేయడం నేరం.' అని హెచ్చరించారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు చేరాలని ప్రచారం.



**పామూరు, ఏప్రిల్ 10, క్రైం కౌంటర్** పామూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన వసతులు,సిబ్బంది కలిగి ఉండి ఎన్నో ర్యాంకులు సాధించామని విద్యార్థులు కు తెలియజేస్తూ పామూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె రాజశేఖర్, లెక్చరర్స్ గుత్తి రమణయ్య, జక్కు సురేష్, సిబ్బంది అడ్మిషన్ డ్రైవ్ ను వగ్గంపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మా కళాశాల నందు ఆహ్లాదకర వాతావరణం, లైబ్రరీ, లేబరేటరీ,అందరూ తప్పనిసరిగా పామూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించవలసిందిగా కోరారు. ఏం పి సి, బై పి సి, సీఈసీ, హెచ్ఈసి తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం కలదు. ఉచిత నోట్స్ లు టెక్స్ట్ బుక్స్ మధ్యాహ్నశీ డొక్కా సీతమ్మ గారి భోజనం సౌకర్యము కలవని తెలిపారు.

## పాఠశాల బలోపేతానికి కృషి చేయాలి!



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** మండలంలోని పోకూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల డిపెప్ జరిగిన పాఠశాల వార్షికోత్సవ సభ ప్రధానోపాధ్యాయులు మన మాధవరావు అధ్యక్షతన ఎంఈఓ 1 మాల్యాద్రి ఎంఈఓ 2 మల్లికార్జున కొండాపురం ఎంఈఓ కె రవికుమార్ కందుకూరు ఎంఈఓ కే సుబ్బారెడ్డి గ్రామ పెద్దలు సోమినేని తిరుమలరావు నల్లమోతు రవీంద్రనాథ్ గొట్టిపాటి హరికృష్ణ ఘటంనేని వెంకటేశ్వర్లు బెంజిమెన్ పుల్లయ్య బర్రె రామారావు నాగభూషణం మొదలగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేసే విధంగా తల్లిదండ్రులకు తగు సూచనలను చేశారు . ప్రభుత్వ పాఠశాల ప్రాధాన్యత వివరిస్తూ ఎంఈఓ లు చాలా చక్కగా మాట్లాడారు. అంతేకాకుండా ఆ గ్రామంలో విలేజ్ డెవలప్మెంట్ రైడర్స్ అనే ముగ్గురు అనేక సేవా కార్యక్రమాలును తలపెడుతూ దానిలో భాగంగా మా పాఠశాలకు రూపు పైన తారుపట్ట సుమారు 25 వేల రూపాయలను ఖర్చుపెట్టి దయాకరు రాజారావు విజయకుమార్ ఏర్పాటు చేయించిన వారినిపాఠశాల తరఫున ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా మా పాఠశాలకు విండోస్ చేయించుకునే దానికి నల్లమోతు రవీంద్ర 10 వేల రూపాయలు గొట్టిపాటి హరికృష్ణ 5000 రూపాయలు అంద జేశారు. కిటికీ రెక్కలను చేయించి ఏర్పాటు చేయించినగ్రామస్తుల సహకారం పాఠశాల పట్ల మరువలేనిదన్నారు.

## ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ.. మధ్యాహ్న భోజనం నాణ్యత లేకపోవడంపై తీవ్ర ఆగ్రహం!



**అమరావతి, ఏప్రిల్ 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాజమండ్రి జిల్లా అనపర్తి నియోజకవర్గంలోని శ్రీ రామారెడ్డి జెడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలకు వెళ్లిన ఆయన స్వయంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని రుచి చూసిన ఎమ్మెల్యే, ఆహార నాణ్యతపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా కూర ఏమాత్రం రుచికరంగా లేకపోవడం, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంపై ఆయన అక్కడి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ఇలాంటి నాణ్యత లేని భోజనం పెట్టడంపై ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ.. 'మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తున్న బుద్ధవరపు చారిటబుల్ ట్రస్ట్ పనితీరుపై గత కొంతకాలంగా అనేక ఆరోపణలు వస్తున్నాయి. ట్రస్ట్ నిర్వహణలో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం ఆడితే సహించేది లేదు' అని అన్నారు. అనంతరం భోజన పథకం నిర్వహణలో జరుగుతున్న పొరపాట్లు, నాణ్యతా లోపాలపై ఎమ్మెల్యే వెంటనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను వివరించిన ఆయన, అధికారుల తీరులో మార్పు రాకపోతే ఈ విషయాన్ని నేరుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని స్పష్టం చేశారు.

## సిబ్బంది నిర్లక్ష్యంపై కలెక్టర్ కు ఎమ్మెల్యే ఫిర్యాదు



**గుడ్లూరు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,** మండలం లోని మోచర్ల గ్రామసచివాలయంలో 11 మంది సిబ్బంది పనిచేస్తుండగా శుక్రవారం ఒక్కరు మాత్రమే డ్యూటీలో ఉన్నారు. మిగతా పదిమంది ఉదయాన్నే రిజిస్టర్ లో సంతకాలనుచేసి వెళ్లిపోయారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీకి వెళ్లడంతో సిబ్బంది నిర్లక్ష్యం వెలుగు చూసింది. సచివాలయ ఉద్యోగులు విధులకు సక్రమంగా రావడం లేదని, తెట్టు గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆయనసచివాలయానికి ఆకస్మికంగా వెళ్లారు. ఆ సమయంలో డిజిటల్ అసిస్టెంట్ ఒక్కరే ఉన్నారు. పదిమందిలో ముగ్గురు మాత్రం గుడ్లూరు ఎంపీడీవో కార్యాలయంలో సమావేశానికి హాజరైనట్లు తెలుసుకున్న ఆయన, మిగిలిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూవారికి మెమోలను ఇవ్వాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఆ తర్వాత కలెక్టర్ రాజాబాబుకు, సచివాలయ ఉద్యోగుల పనితీరుపై ఫిర్యాదు చేశారు. విధులలో నిర్లక్ష్యంగా ఉన్న వారిపై చర్యలకు సిఫార్సు చేశారు.

## టిడిపి యువనేత యాదాల సాయి కిరణ్ కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బైరెడ్డి, దారపనేని



**పామూరు, ఏప్రిల్ 10, క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గ పామూరు మండల టిడిపి యువనేత, పామూరు మేజర్ పంచాయితీ మాజీ ఉపసర్పంచ్, యాదాల సాయి కిరణ్ కు శుక్రవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ఘనంగా స్వామివారి దుశ్యాలువ తో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బైరెడ్డి, దారపనేని మాట్లాడుతూ మాకు అత్యంత ప్రీతిపాత్రులైన కీర్తిశేషులు, దివంగత వైవి శేషారావు,పామూరు మండల క్రియాశీలక రాజకీయాలలో మకుటం లేని మహారాజుగా, కనిగిరి మాజీ శాసనసభ్యులు దివంగత ఇరిగినేని తిరుపతి నాయుడుకు ముఖ్య అనుచరులుగా ఉంటూ ఇరిగినేని ఆశీస్సులతో పామూరు మండల ఎంపీపీ, రెండు దఫాలు పామూరు సర్పంచ్ పదవులను అధిరోహించి మండల ప్రజల మన్ననలు పొందిన దివంగత వైవి శేషారావు కుమారుడు వైవి సాయికిరణ్ భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులను పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.

## గల్ఫ్ - విజయవాడ మధ్య జజీరా ఎయిర్‌లైన్స్ విమానాలు

### 13 నుంచి 29 వరకు రిలీఫ్ ఫ్లైట్స్ సౌదీలో దమ్మమ్ ఎయిర్‌పోర్టుకు షెడ్యూల్స్




**ఏప్రిల్ 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశ్చిమాసియాలో యుద్ధంతో గల్ఫ్‌లో చిక్కుకుపోయిన తెలుగు వారు స్వదేశానికి రావడానికి కొత్త విమాన సర్వీసులు అందుబాటు లోకి వస్తున్నాయి. యుద్ధానికి రెండు వారాల పాటు విరామం లభించడంతో సౌదీ అరేబియాలోని దమ్మమ్ నుంచి, విజయవాడ మధ్య రిలీఫ్ ఫ్లైట్స్ నడపడానికి జజీరా ఎయిల్‌లైన్స్ సిద్ధమైంది. ఈనెల 13 నుంచి 29 వరకు ఆ ప్రత్యేక సర్వీసులు నడపనుంది. ఈ మేరకు విజయవాడ విమానాశ్రయ అధికారులకు సమాచారం ఇవ్వటంతో పాటు స్లాట్‌ను బుక్ చేసుకుంది. సోమ, బుధ, శుక్రవారాల్లో ఆ విమానాలు నడుస్తాయి. ఎయిర్‌పోర్టు అధికారులకు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం విజయవాడ, దమ్మమ్‌ల మధ్యనే విమానాలు నడుస్తాయి. దమ్మమ్‌కు చేరాక అక్కడి నుంచి కువైట్‌కు కూడా ఈ సర్వీసులు వెళ్లనున్నట్టు తెలుస్తోంది.

నేటి నుంచే హైదరాబాద్‌కు 'ఫ్లై 91' సర్వీసులు

విజయవాడ–హైదరాబాద్ మధ్య 'ఫ్లై 91' ఎయిర్‌లైన్స్ విమాన సర్వీసులు శుక్రవారం నుంచి ప్రారంభం కాబోతున్నాయి. 7.30 గంటలకు నూతన విమాన సర్వీసు హైదరాబాద్‌కు బయలుదేరుతుంది. కాగా, విజయవాడ విమానాశ్రయం అద్భుతమైన ఘనతను సాధించింది. 2025–26 ఆర్థిక సంవత్సరంలో 14.14 లక్షల మంది ప్రయాణికులు ఇక్కడి నుంచి రాకపోకలు సాగించారు. 2024–25లో ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 31 వేల మంది ప్రయాణికులు పెరిగారు. ఏడాది మొత్తం 17,533 విమానాలు (అన్ని ట్రిప్పులు కలిపి) తిరిగాయి. అంత క్రితం ఏడాది 16,770 విమానాలు రాకపోకలు సాగించాయి.

క్రైం కౌంటర్ విజయవాడ

# 18న మన వారసత్వానికి ఘనమైన వెలుగు..


ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తాం..
వారసత్వాన్ని కాపాడుకుంటూ బలమైన భవిష్యత్తును నిర్మించే ప్రయత్నం..
హెరిటేజ్ ట్రెక్కింగ్, హెరిటేజ్ వాక్, కొండపల్లి బొమ్మల మేళా, వారసత్వానికి సంగీత ఝురి..
-మీడియా సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా,కలెక్టరేట్,ఏప్రిల్ 10(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** మన ఘనమైన వారసత్వాన్ని కాపాడుకుంటూ బలమైన భవిష్యత్తును నిర్మించే ప్రయత్నంలో భాగంగా ఈ నెల 18న ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని, వినూత్న కార్యాచరణతో వారసత్వానికి పట్టంకట్టే ఈ చొరవను విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.
ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలపై కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర పర్యాటక, ఎన్టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, జిల్లా పర్యాటక ప్రాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కనకదుర్గమ్మ వారి ఆలయంతో పాటు మొగల్రాజపురం గుహలు, అక్కన్న మాదన్న గుహలు, గాంధీ కొండ, కొండపల్లి ఖిల్లా.. ఇలా మన ఘన సాంస్కృతిక వారసత్వ సంపదకు ఎన్నో ప్రతీకలు ఉన్నాయని.. వీటిని కాపాడుకుంటూ భావితరాలకు విలువైన వెలకెట్టలేని వారసత్వాన్ని బహుమతిగా ఇవ్వాల్సిన అవసరం ఉందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. హెరిటేజ్ ట్రెక్కింగ్ నుంచి సంగీత స్వర ఝురి వరకు:
ఈ నెల 18వ తేదీ ఉదయం కొండపల్లి ఖిల్లాపైకి హెరిటేజ్ ట్రెక్కింగ్ ఉంటుందని.. ఉదయం 6 గంటలకు ఇది ప్రారంభమవుతుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. అదేవిధంగా కొన్ని స్పోర్ట్స్ ఈవెంట్లు కూడా జరుగుతాయన్నారు.
ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ (ఐఎన్‌టీఏసీహెచ్) భాగస్వామ్యంతో నగరంలో హెరిటేజ్ వాక్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. కొండపల్లిలో కొండపల్లి బొమ్మలతో మేళా కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని.. ఇది మూడు రోజుల పాటు కొనసాగుతుందని వెల్లడించారు. వారసత్వ సంస్కృతి, ఆధునిక జెన్ జెడ్, పండగలు, సుస్థిర అభివృద్ధి తదితర అంశాలపై మార్చి 8న కొండపల్లి బొమ్మల పోటీ నిర్వహించడం జరిగిందని.. ఇందులోని విజేతకు కొండపల్లి బొమ్మల మేళా కార్యక్రమం సందర్భంగా రూ. లక్ష విలువైన బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 18వ తేదీ రాత్రి ఇందిరాగాంధీ మునిసపల్ మైదానం పక్కన ఖాళీ స్థలంలో సంగీత ఝురితో వారసత్వానికి పట్టంకట్టే కార్యక్రమం జరుగుతుందని.. ఈ కార్యక్రమానికి ప్రముఖ గాయకులు ఎస్పీ చరణ్, సునీత తదితరులు పాల్గొంటారని తెలిపారు. వారసత్వ ఔన్నత్యానికి ప్రతీకలుగా నిలిచే వారిని గుర్తించి, వారిని ఘనంగా సత్కరించడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. వారసత్వ సంపదను భావితరాలకు అందించే బృహత్ సంకల్పానికి ప్రతిఒక్కరూ కలిసిరావాలని.. సమష్టి కృషితో విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ ఒక్క సంవత్సరానికి పరిమితం కాకుండా వీటిని ఏటా నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు.
సమావేశంలో ఇన్‌టాక్ విజయవాడ చాప్టర్ కన్వీనర్ సాయి పాపినేని, ఆర్‌టీఐహెచ్ విజయవాడ సీఈవో జి.కృష్ణన్, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, కొండపల్లి బొమ్మల హస్తకళాకారుల సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సమాధులు తవ్వి విద్వేషాలు రెచ్చగొడుతున్న విటిపిఎస్ అధికారులు..

**కోర్టు ఆదేశాలు సైతం ధిక్కరిస్తున్నారు..?**
**వీటిపిఎస్ అధికారుల తీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు..!**
**జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన అల్తాఫ్ బాబా..**







**ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి మున్సిపాలిటీ,ఏప్రిల్ 10(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** ముస్లిం సమాధులు తవ్వి విద్వేషాలు రెచ్చగొడుతున్న డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ లక్ష్మి శా ను కోరారు రాష్ట్ర అహలె సున్నతుల్ జమాత్ కన్వీనర్ అల్తాఫ్ బాబా. హైకోర్టు 2702 / 2026 ఆర్డర్ ప్రకారం 428 ముస్లిం బరియల్ గ్రౌండ్ గా ఉందని అక్కడ ఎలాంటి తవ్వకాలు జరపరాదని ఆర్డర్ ఇచ్చిన... హైకోర్టు ఆదేశాలు ధిక్కరిస్తూ తవ్వకాలు జరపడం దారుణం అన్నారు. జెసిపిలు , ఒక ప్రోక్లైన్లతో సమాధులు తవ్వి ఇష్ట రాజ్యాంగ అంశం చేయడం తీవ్ర అభ్యంతరకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో చరిత్ర కలిగిన కొండపల్లిలో వీటిపిఎస్ అధికారులు విధ్వంసం సృష్టిస్తున్నారని, పురాతన రాళ్లను తొలగించడం తగదని అన్నారు. వీటిపిఎస్ పై వెంటనే కోర్టు ధిక్కారం కేసు వేస్తామని, కలెక్టర్ స్పందించి, మనోభావాలు కాపాడే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఒకపక్క రాష్ట్ర ముఖ్యమంత్రి సమస్యలు లేకుండా ప్రజలతో మమేకమై ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని చెప్తుంటే మరోపక్క అందుకు విరుద్ధంగా ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలాగా ముస్లిం మైనార్టీలను రెచ్చగొడుతున్నారు వీటీపీఎస్ అధికారులు. వెంటనే తవ్వకాలు ఆపకపోతే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, గవర్నర్ నజీర్ అహ్మద్ కు ఈ సంఘటనపై ఫిర్యాదు చేస్తామని న్యాయం జరిగే వరకు పోరాడుతామని హెచ్చరించారు.

# కడపలో ప్రేమోన్మాది ఘాతుకం.. బాలికను గొంతు కోసి హత్య




**కడప, ఏప్రిల్ 10** కడప జిల్లా ఖాజీపేట మండలంలో మనసును కలచివేసే దారుణ ఘటన చోటుచేసుకుంది. ప్రేమ పేరుతో వెంటపడి, చివరకు బాలిక ప్రాణాలనే బలిగొన్న ఓ ప్రేమోన్మాది ఘాతుకం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ప్రేమించలేదనే కోపంతో ఓ ఉన్మాది రెచ్చిపోయాడు. తనను పెళ్లి చేసుకోవడానికి నిరాకరించిందనే కక్షతో ఓ బాలికను అత్యంత దారుణంగా గొంతు కోసి హతమార్చాడు. ఈ ఘటన ఖాజీపేట మండల పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై కడప జిల్లా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.
ఏం జరిగిందంటే..
పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కడప జిల్లాలోని ఖాజీపేట మండలం ఆంజనేయకోట్టాలు గ్రామానికి చెందిన ఆవుల వెంకటేశ్ అనే యువకుడు, అదే మండలం ఖాజీపేట అగ్రహారానికి చెందిన ఓ బాలికను కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. ఆమెను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసేవాడు. అయితే, అందుకు బాలిక నిరాకరించడంతో ఆమెపై కక్ష పెంచుకున్నాడు.
ఘాతుకానికి ఒడిగట్టిన తీరు.. శుక్రవారం నాడు బాలిక ఒంటరిగా ఉన్న సమయం చూసి వెంకటేశ్ ఆమెపై దాడికి దిగాడు. తన వెంట తెచ్చుకున్న పదునైన ఆయుధంతో బాలిక గొంతు కోశాడు. తీవ్ర రక్తస్రావంతో కుప్పకూలిన ఆమెను స్థానికులు, కుటుంబ సభ్యులు గమనించారు. హుటాహుటిన బాలికను చికిత్స నిమిత్తం కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేశారు. గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో, ఆస్పత్రికి చేరుకోకముందే బాలిక మార్గమధ్యంలోనే ప్రాణాలు విడిచింది. నిండు నూరేళ్ల భవిష్యత్తు ఉన్న బాలిక ఇలా ఉన్మాది చేతిలో బలికావడంపై బంధువులు, స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు.
పోలీసుల అదుపులో నిందితుడు..
ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఖాజీపేట పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. పరారీలో ఉన్న ప్రేమోన్మాది ఆవుల వెంకటేశ్‌ను గాలించి, స్వల్ప వ్యవధిలోనే అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై హత్య కేసు, హత్యకు గురైన బాలిక మైనర్ కావడంతో పోక్సో చట్టం కింద చర్యలు తీసుకునే దిశగా పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ హత్య వార్త తెలియడంతో ఖాజీపేట అగ్రహారం, ఆంజనేయకోట్టాలు గ్రామాల్లో ఉద్రిక్తత నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ప్రేమ పేరుతో యువతులపై జరుగుతున్న ఇలాంటి దాడులు సమాజానికి ఆందోళన కలిగిస్తున్నాయని పలువురు అంటున్నారు. మైనర్ల భద్రత విషయంలో తల్లిదండ్రులు, ప్రభుత్వం మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పలువురు చెబుతున్నారు. నిందితుడికి కఠిన శిక్ష పడాలని బాధితురాలి కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# వైఎస్ఆర్ మృతిపై బొత్స కన్నీరు పెట్టారు కానీ జగన్ పాత్రను ఖండించ లేదు: సోమిరెడ్డి



**నెల్లూరు, ఏప్రిల్ 10 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో వీకెండ్ కథనంపై వైసీపీ నేతలు వ్యవహరిస్తున్న తీరుపై టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం నెల్లూరులో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ నేతలు కాకాణి గోవర్ధన్ రెడ్డి, అంబటి రాంబాబు, పేర్ని నాని తదితరులు వాడిన భాష కంటే ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ వాడిన భాష పెద్దదేమి కాదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వైసీపీ నేతలు ఉత్తర కొరియా అనుకుంటున్నట్లు ఉన్నారని వ్యంగ్యంగా అన్నారు. మగాళ్లు అయితే రండి అంటూ సవాల్ విసిరిన మాజీ మంత్రి కాకాణి.. చింతామణిలో ఎందుకు దాకున్నట్లు అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. రామోజీ రావు, రాధాకృష్ణ మీద కేసులు పెడతామని బెదిరిస్తున్నారని వైసీపీ నేతలపై మండిపడ్డారు.టీడీపీ వాళ్లకి క్రమశిక్షణ ఉందన్నారు. వైసీపీ నేతల లాగా తమకు మాట్లాడడం రాదని చెప్పారు. హైకోర్టు తీర్పు వైసీపీకి చెంపపెట్టు అని ఈ సందర్భంగా సర్వేపల్లి ఎమ్మెల్యే గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో రూ.3,500 కోట్లు మద్యం మాఫియా వల్ల 50 వేల మంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మృతి చెందిన ఘటనలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కన్నీరు పెట్టుకున్నారు.. కానీ వైఎస్ జగన్ పాత్రను ఖండించలేదని ఈ సందర్భంగా సోమిరెడ్డి వివరించారు.రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసీపీ తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశమే లేదని జోస్యం చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు పాలనలో వస్తున్న పెట్టుబడులు చూసి వైసీపీ నేతలు తలదించుకోవాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన పాపాలకు ఈ రోజు అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. కాకాణిలా పారిపోయే వారు టీడీపీలో లేరని సోమిరెడ్డి స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వస్తే ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ ఊపిరి ఉండదన్నందుకు అటెంప్ట్ మర్డర్.. వైసీపీ వారికి వర్తిస్తుందని స్పష్టం చేశారు. కాకాణి బహిరంగంగా పత్రికాధిపతులను బెదిరిస్తుంటే పోలీసులు ఎందుకు ఆలోచిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. కాకాణిపై కేసు నమోదు చేయాలనీ ఈ సందర్భంగా పోలీసులను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి డిమాండ్ చేశారు. గతంలో అధికారంలోకి వస్తే మొదటి సంతకాలు ప్రజా సంక్షేమం మీద ఉండేదని.. రేపు జగన్ అధికారంలోకి వస్తే ఆంధ్రజ్యోతి రద్దు మొదటి సంతకం అంటున్నారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు.

# అనంతపురంలో 'ఆపిల్' సిరి..

**అనంతపురం, ఏప్రిల్ 10:** ఉద్యాన పంటల సాగులో అనంతపురం జిల్లా రైతులది ప్రత్యేక శైలి. వినూత్న పంటలను పండించడంలో తాము ఎవరికీ తీసిపోమని మరోసారి నిరూపించారు జిల్లాలోని సిండికేట్‌నగర్‌కు చెందిన రైతు రమణారెడ్డి. మండుటెండలకు నిలయమైన అనంత నేలపై, చల్లని ప్రదేశాల్లో పెరిగే 'ఆపిల్' పంటను సాగు చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు.మర్తాడు గ్రామంలోని తనకున్న రెండున్నర ఎకరాల పొలంలో రమణారెడ్డి మూడేళ్ల కిందటే ఆపిల్ సాగుకు శ్రీకారం చుట్టారు. అయితే, మొదట్లో నాటిన మొక్కలు ఇక్కడి అధిక ఉష్ణోగ్రతలను తట్టుకోలేక ఆశించిన దిగుబడిని ఇవ్వలేదు. చాలామంది రైతులు ఇక్కడితో ఆగిపోతారు, కానీ రమణారెడ్డి మాత్రం తన ప్రయత్నాన్ని ఆపలేదు.
ఇజ్రాయెల్‌లో ఉన్న తన స్నేహితుడి సలహా రమణారెడ్డి సాగు విధానాన్ని మార్చివేసింది. వేడి వాతావరణాన్ని తట్టుకునే కేఎల్‌డీ రకం ఆపిల్ మొక్కలను 2024 అక్టోబరులో తెప్పించారు. ఒక్కో మొక్కకు రూ. 650 చొప్పున ఖర్చు చేసి, మొత్తం 1,500 మొక్కలను నాటారు. అనంతపురంలో నమోదయ్యే 45 డిగ్రీల ఉష్ణోగ్రతలను సైతం తట్టుకుని ఈ మొక్కలు ఆరోగ్యంగా పెరగడం విశేషం.రైతు పడిన కష్టానికి తగిన ప్రతిఫలం దక్కింది. పది రోజుల కిందట మొదటి విడతగా కోసిన టన్ను ఆపిల్ పండ్లను బెంగళూరులోని ఒక ప్రముఖ మార్ట్ రూ. 1.50 లక్షలకు కొనుగోలు చేసింది. సాధారణ పంటలతో పోలిస్తే ఇది అత్యంత లాభదాయకమైన దిగుబడి కావడంతో తోటి రైతులు రమణారెడ్డి కృషిని అభినందిస్తున్నారు. అనంతపురం నేల ఆపిల్ సాగుకు పనికిరాదనే అపోహను రమణారెడ్డి పటాపంచలు చేశారు. సరైన రకాలను ఎంచుకుని, సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిస్తే కరువు నేలలోనూ సిరులు పండించవచ్చని ఆయన నిరూపించారు.



క్రై కౌంటర్ సినిమా
శనివారం 11 ఏప్రిల్ 2026



## మొద్దు శీను జైలు నుంచి ఆ లెటర్‌లో నాకు ఏం రాసాడంటే..

టాలీవుడ్ నటుడు, రచయిత గొల్లపూడి మారుతీరావు తన అద్భుతమైన నటనతోనే కాకుండా, తన పదునైన కలంతోనూ తెలుగు సాహితీ జగత్తులో చెరగని ముద్ర వేశారు. గతంలో ఆయన ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన నవలలు, వాటి వెనుక ఉన్న ఆసక్తికర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తన రచనలు సమాజంలోని అత్యున్నత శిఖరాల నుంచి అట్టడుగు స్థాయి వ్యక్తుల వరకు ఎలా చేరువయ్యాయో ఆయన వివరించారు. గొల్లపూడి రాసిన అత్యంత ప్రజాదరణ పొందిన నవలల్లో 'సాయంకాలం అయ్యింది' ఒకటి. ఈ నవలకు వచ్చిన స్పందన చూసి ఆయనే ఆశ్చర్యపోయారు. దేశ మాజీ ప్రధాని పి.వి. నర్సింహారావు వంటి మేధావి ఈ నవలలోని 'రేచకుడు' పాత్రను ప్రశంసిస్తూ స్వయంగా ఉత్తరం రాశారు. అదే సమయంలో, చంచల్‌గూడ జైలులో శిక్ష అనుభవిస్తున్న 'మొద్దు శీను' కూడా ఈ నవలను చదివి ప్రభావితుడై, గొల్లపూడిని తన గురువుగా పేర్కొంటూ లేఖ రాయడం విశేషం. ఒక ప్రధాని, ఒక ఖైదీ ఇద్దరి మనసులను గెలుచుకోవడం తన రచనా ప్రస్థానంలో మరుపురాని ఘట్టమని ఆయన పేర్కొన్నారు.ఆయన కలం నుంచి జాలువారిన 'రుణం' నవల వైష్ణవ సంప్రదాయం నేపథ్యంలో సాగితే, 'ఎర్ర సీత' నవల స్త్రీల మనోభావాలను అద్దం పట్టింది. అయితే ఒడిశాలోని అనుభవాల ఆధారంగా రాసిన 'జుజుమురి' కథ అంటే ఆయనకు ప్రాణం. ఈ కథను సినిమాగా మలచాలని దిగ్గజ దర్శకుడు శ్యామ్ బెనెగల్ ప్రయత్నించారు, అలాగే సంగీత విద్వాంసుడు మంగళంపల్లి బాలమురళీకృష్ణ సంగీతం అందించడానికి సిద్ధపడ్డారు. ఇంతటి గొప్ప కలయిక కుదిరినప్పటికీ, అనివార్య కారణాల వల్ల ఆ ప్రాజెక్టు పట్టాలెక్కకపోవడం పట్ల ఆయన కొంత ఆవేదన వ్యక్తం చేశారు.
తన ఆత్మకథ 'జీవనకాలం' గురించి మాట్లాడిన ఆయన.. అందులో ఎక్కడా అసత్యాలకు చోటు ఇవ్వలేదని స్పష్టం చేశారు. సాధారణంగా ఆత్మకథలు రాసేటప్పుడు రచయితలు తమ గురించి గొప్పగా చెప్పుకోవడానికి లేదా నిజాలను దాచడానికి ప్రయత్నిస్తారని.. కానీ తాను మాత్రం గాంధీజీ మార్గంలో పూర్తి నిబద్ధతతో, నిజాన్ని మాత్రమే ఆవిష్కరించానని చెప్పారు. తన జీవితంలోని వెలుగు చీకట్లను ఏమాత్రం దాచకుండా పాఠకుల ముందు ఉంచానని ఆయన సగర్వంగా పేర్కొన్నారు. నటుడిగా వందలాది పాత్రల్లో మెరిసినా, రచయితగా అక్షర సేద్యం చేయడంలోనే తనకు నిజమైన తృప్తి దొరికిందని గొల్లపూడి మారుతీరావు ఆ సమయంలో చెప్పేవారు.



## పుచ్చకాయ తింటూ పొరబాటున గింజలు మింగేశారా?

వేసవిలో పుచ్చకాయలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి రుచిగా ఉండటమేకాకుండా వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా ఎన్నో విధాలుగా సహాయపడుతుంది. ఆరోగ్యంగా ఉండటానికి పుచ్చకాయ తినడం తప్పనిసరి. తీవ్రమైన వేడిలో శరీరాన్ని తాజాగా ఉంచడానికి పుచ్చకాయ కంటే మంచిన మరో ప్రత్యామ్నాయం లేదంటే అతిశయోక్తి కాదు. ఎందుకంటే పుచ్చకాయలో 92 శాతం నీరు ఉంటుంది. ఇందులో విటమిన్లు, ఐరన్ కూడా పుష్కలంగా ఉంటాయి. పుచ్చకాయలో కేలరీల స్థాయి చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల మధుమేహ రోగులు కూడా పుచ్చకాయ హాయిగా తినవచ్చు. కాబట్టి ఎండ వేడిమికి చర్మం కమిలిపోకుండా ఉండాలంటే తియ్యని పుచ్చకాయ ముక్కలు తినాల్సిందే. ఫలితంగా మీ శరీరం ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటుంది. పుచ్చకాయ మాత్రమే కాదు పుచ్చకాయ గింజలు కూడా ఆరోగ్యానికి మేలు చేస్తాయి.
చాలా మంది పుచ్చకాయ తినేటప్పుడు పొరపాటున గింజలను మింగేస్తుంటారు. దీనికి భయపడాల్సిన అవసరం లేదు. నిజానికి ఇది పొరపాటు కాదని నిపుణులు చెబుతున్నారు. పైగా పుచ్చకాయ గింజలను నేరుగా కూడా తినవచ్చు.
పుచ్చకాయ గింజలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు
పుచ్చకాయ గింజలలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా పుచ్చకాయ గింజలు ఆహారం త్వరగా జీర్ణం కావడానికి కూడా సహాయపడతాయి. చర్మంపై ముడతలను తగ్గించడానికి లేదా చర్మపు కాంతిని పెంచడానికి పుచ్చకాయ గింజలు అద్భుతంగా పనిచేస్తాయి. పుచ్చకాయ ముక్కలుగా కట్ చేసి, దాని గింజలను వేరు చేయాలి. ఆ తర్వాత దానిని



ఎండలో ఆరబెట్టి, పొడి పెనంలో వేయించాలి. ఈ గింజలను నేరుగా నమిలి తినవచ్చు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తర్వాత లేదా భోజనం తర్వాత తినవచ్చు. బరువు తగ్గాలనుకునేవారు మధ్యాహ్నం పూట చిరుతిండిగా పుచ్చకాయ గింజలను తినవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల ఆకలి తక్కువగా అనిపించి, వేగంగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అలాగే అన్నంతో పాటు పుచ్చకాయ గింజలను కూడా తినవచ్చు. దీనివల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది

## పేపర్ కప్ లు వాడటం ఆరోగ్యానికి మంచిదనుకుంటున్నారా..




మనం చూసే పేపర్ కప్పులు కేవలం కాగితంతోనే తయారవ్వవు. అవి తడవకుండా ఉండటానికి వాటి లోపలి భాగంలో ఒక సన్నని ప్లాస్టిక్ పొరను ఉపయోగిస్తారు. వేడి వేడి టీ లేదా కాఫీ ఆ కప్పులో పోసినప్పుడు, ఆ వేడికి ప్లాస్టిక్ కరిగి ప్రమాదకరమైన రసాయనాలు పానీయంలో కలిసిపోతాయి. దీనివల్ల కలిగే దీర్ఘకాలిక నష్టాలు, పర్యావరణంపై దీని ప్రభావం గురించి వివరంగా తెలుసుకుందాం. మైక్రోప్లాస్టిక్స్ కాగితం కప్పులలో ఉండే అత్యంత సన్నని ప్లాస్టిక్ పొరను మైక్రోప్లాస్టిక్స్ అంటారు. వేడి కాఫీ లేదా టీతో ఈ ప్లాస్టిక్ పొరలోని రసాయనాలు కలిసిపోయి నేరుగా మన జీర్ణవ్యవస్థలోకి చేరుతాయి. శాస్త్రీయ పరిశోధనల ప్రకారం ఇవి రక్తంలోని హార్మోన్ల వ్యవస్థను దెబ్బతీసి రక్తప్రసరణకు ఆటంకంగా మారుతాయి. దీనివల్ల కీళ్ల నొప్పులు, జీర్ణకోశ వ్యాధులు, చివరికి క్యాన్సర్ వంటి తీవ్రమైన సమస్యలకు దారితీసే అవకాశం ఉంది. ఈ రసాయనాల ప్రభావం వెంటనే కనిపించకపోయినా, శరీరంలో పేరుకుపోవడం వల్ల దీర్ఘకాలంలో కోలుకోలేని ఆరోగ్య సమస్యలు తప్పవని వైద్యులు స్పష్టం చేస్తున్నారు.
ప్లాస్టిక్ పార్సిల్స్
కేవలం పేపర్ కప్పులే కాదు, కర్రీ పాయింట్స్ నుండి వేడి కూరలను ప్లాస్టిక్ కవర్లలో పార్సిల్ తీసుకెళ్లడం కూడా అంతే ప్రమాదకరం. వేడి పదార్థాలు ప్లాస్టిక్ కవర్లతో స్పర్శించినప్పుడు ప్లాస్టిక్‌లోని హానికర కారకాలు ఆహారంలో కలిసిపోతాయి. ఇవి శరీరంలో చేరి హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తాయి. ప్లాస్టిక్ కాలుష్యం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏటా దాదాపు 10 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది కేవలం మానవ ఆరోగ్యానికే కాదు, భూమిపై ఉండే పర్యావరణానికి కూడా పెను సవాలుగా మారింది. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలిసిపోవడానికి వందల ఏళ్లు పడుతుంది, ఇది భవిష్యత్తు తరాలకు తీరని నష్టం కలిగిస్తుంది.
ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలు
ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించకపోతే భవిష్యత్తులో పెను ప్రమాదం పొంచి ఉందని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు. వీలైనంత వరకు గాజు, స్టీల్ లేదా సిరామిక్ కప్పులను వాడటం ఆరోగ్యానికి మరియు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుంది. బయటకు వెళ్లే సమయంలో మీ సొంత రీయూజబుల్ కప్పును వెంట తీసుకెళ్లడం అలవాటు చేసుకోవాలి. కాఫీ షాపుల్లో లేదా టీ స్టాళ్లలో పేపర్ కప్పులను నిరాకరించి, పర్యావరణ హితమైన మట్టి పాత్రలు లేదా స్టీల్ గ్లాసులను ఎంచుకోవడం ఉత్తమం. చిన్నపాటి మార్పులే మన ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా ఈ భూమిని పదిలంగా ఉంచుతాయి. పేపర్ కప్పులు, ప్లాస్టిక్ ప్లేట్లను ఎంత త్వరగా మానుకుంటే అంత మంచిది. నిర్ణయం మీ చేతుల్లోనే ఉంది.

## కోహ్లీ వారసుడు తనేనా ? వైభవ్ కోసం ఆర్సీబీ స్కెచ్..




వైభవ్ సూర్యవంశీ.. భారత క్రికెట్ ఆకాశంలో ధ్రువతారలా మెరుస్తున్న 15 ఏళ్ల వండర్ కిడ్. ఒక్క ఏడాదిలోనే ప్రపంచ క్రికెట్ చూపు తనవైపు తిప్పుకున్న ఈ కుర్రాడు ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ జట్టులో ఉన్నాడు. అయితే భవిష్యత్తులో వైభవ్ ఏ జట్టుకు ఆడనున్నాడు? రాజస్థాన్‌లోనే కొనసాగుతాడా లేక మరేదైనా పెద్ద టీమ్ అతడిని ఎగరేసుకుపోతుందా? అన్న చర్చ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. ముఖ్యంగా వైభవ్ తర్వాతి మకాం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కావచ్చని వినిపిస్తున్న వార్తలు ఫ్యాన్స్‌లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.
కోహ్లీ వారసుడిగా వైభవ్?
బీహార్ రాజధాని పాట్నాలో జెనెక్స్ అకాడమీ నడుపుతున్న మనీష్ ఓజా దగ్గరే వైభవ్ క్రికెట్ ఓనమాలు నేర్చుకున్నాడు. వైభవ్ టాలెంట్ గురించి మనీష్‌కు తెలిసినంతగా ఎవరికీ తెలియదు. తాజాగా టీవీ9కి ఇచ్చిన ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూలో మనీష్ ఓజా ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. భవిష్యత్తులో విరాట్ కోహ్లీ ఐపీఎల్ నుంచి తప్పుకుంటే, ఆర్సీబీకి ఒక కొత్త రోల్ మోడల్ కావాలని, ఆ స్థానాన్ని భర్తీ చేసే సత్తా వైభవ్ సూర్యవంశీకి మాత్రమే ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బ్రాండ్ వాల్యూ పరంగా కోహ్లీ ఇమేజ్‌ను కొనసాగించే సత్తా వైభవ్‌కు ఉందని ఆయన చెప్పుకొచ్చారు.మెగా వేలంలో ఆర్సీబీ భారీ స్కెచ్2028 సీజన్ కంటే ముందు జరిగే మెగా వేలంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వైభవ్ కోసం సర్వశక్తులు ఒడ్డుతుందని కోచ్ మనీష్ ఓజా జోస్యం చెప్పారు. "ప్రతి టీమ్‌కు ఒక బ్రాండ్ అంబాసిడర్ కావాలి. రాజస్థాన్ రాయల్స్‌లో వైభవ్, యశస్వి బ్యాటింగ్ చేసినంత సేపు టీవీ చూసి తర్వాత ఆపేసే వారు చాలా మంది ఉన్నారు. చెన్నైలో ధోనీ తర్వాత టీమ్‌ను ఎవరు చూస్తారు? అందుకే ఆర్సీబీ తన భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వైభవ్‌ను కొనుగోలు చేసేందుకు ఎంతకైనా తెగిస్తుంది" అని ఆయన వ్యాఖ్యానించారు.
రాజస్థాన్ రాయల్స్ అంత తేలికగా వదులుతుందా?
కోచ్ మాటలు వినడానికి ఆసక్తికరంగా ఉన్నా.. క్షేత్రస్థాయిలో ఇది అంత సులభం కాదు. ఏ జట్టు అయినా తమ వద్ద ఉన్న అత్యుత్తమ ఆటగాళ్లను వదులుకోవడానికి ఇష్టపడదు. ముఖ్యంగా రాజస్థాన్ రాయల్స్ వైభవ్ సూర్యవంశీ లాంటి అరుదైన ప్రతిభను వెలికితీసి అతనికి గుర్తింపు తెచ్చింది. మెగా వేలం నిబంధనల ప్రకారం ప్రతి టీమ్ 4 నుంచి 6 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకునే అవకాశం ఉంటుంది. రాజస్థాన్ ఖచ్చితంగా వైభవ్‌ను రిటైన్ చేసుకునేందుకే మొగ్గు చూపుతుంది. వైభవ్ కూడా ఒకవేళ తనకు తానుగా రిలీజ్ చేయమని కోరితే తప్ప, అతను జట్టును వీడే అవకాశం లేదు.
భవిష్యత్తుపై భారీ అంచనాలు
ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ వయస్సు కేవలం 15 ఏళ్లే. అంటే అతని ముందు సుదీర్ఘమైన కెరీర్ ఉంది. 2027 చివరిలో జరిగే మెగా వేలం నాటికి వైభవ్ మరింత రాటుదేలే అవకాశం ఉంది. అప్పుడు అతని ధర రూ.10 నుంచి 12 కోట్ల పైమాటే ఉంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరి ఆర్సీబీ ఆశలు నెరవేరుతాయా? లేదా రాజస్థాన్ తన స్టార్ ప్లేయర్‌ను భద్రంగా కాపాడుకుంటుందా? అనేది వేచి చూడాలి.



Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In